www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
సంక్రాంతి శుభాకాంక్షలు



మంగళవారం | 14-1-2025 | పేజీలు: 8+8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 22 | సంచిక (Issue) : 14

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, పుష్యమాసం, బహుళపక్షం; తిథి: పాడ్యమి తె. 3.21 తదుపరి విదియ; నక్షత్రం: పునర్వసు ఉ. 10.17 తదుపరి పుష్యమి; వర్జ్యం: రా.6.20-7.57; దుర్ముహూర్తం: ఉ.9.04-9.49, రా.10.11-11.01; అమృతఘడియలు: ఉ.7.55-9.28, తె.4.01-5.37; రాహుకాలం: మ.3.00-4.30, సూర్యోదయం:6.52; సూర్యాస్తమయం: 5.56

ఖమ్మం సిటీ

Khammam | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

నవ్య డాక్టర్

మంగళవారం 14 జనవరి 2025





పండుగ నాడు... పోషక శోభ

మకర సంక్రాంతి విందు పసందైన ఆరోగ్యాన్ని అందించేలా ఉండాలి. అందుకోసం పండుగ పిండివంటల్లో ఈ పోషకభరిత పదార్థాలకు స్థానం కల్పించాలి. సంక్రాంతితో ఆరోగ్య శోభ వెల్లివిరియడం కోసం అనుసరించవలసిన పోషక నియమాలు ఇవే!

పండుగల్లో పిండివంటలదే ప్రత్యేక స్థానం. నోరూరించే పిండివంటల్లో ఆరోగ్య ప్రయోజనాలు కూడా దాగి ఉంటాయి. వ్యాధినిరోధకశక్తిని పెంచడం ద్వారా కాలానుగుణ రుగ్మతల నుంచి రక్షణ కల్పించే బలవర్ధకమైన పోషకాలను అందించడమే పండుగనాటి పిండిపదార్థాల లక్ష్యం. కాబట్టి సంప్రదాయసిద్ధమైన పిండివంటలకే ప్రాధాన్యమిస్తూ, వాటిలో పోషకవిలువలకు పెద్ద పీట వేయాలంటున్నారు వైద్య నిపుణులు.

పోషకభరిత నువ్వులు

నువ్వుల్లో జింక్, క్యాల్షియం, పీచు సమృద్ధిగా ఉంటాయి. నువ్వులు ఆరోగ్య ప్రయోజనాలను అందించే శక్తిభాండాగారాల్లాంటివి. కాబట్టి నువ్వులతో లడ్లు చేసుకోవాలి. అరిసెల్లో కూడా నువ్వులు చేర్చాలి.



నువ్వుల లడ్డూలు

దీన్లోని నువ్వులు, బెల్లం, వేరుశనగలు, యాలకుల పొడిలో లెక్కలేనన్ని పోషకాలుంటాయి. సంక్రాంతి నాడు వండుకునే ఈ సంప్రదాయ పిండి వంటతో ఒరిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏవంటే...

నువ్వులు: నల్ల నువ్వుల్లో విటమిన్లు, ప్రొటీన్లు, ఇనుము, క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు ఎక్కువ. వీటితో రక్తంలో చక్కెర నియంత్రణలో ఉండడంతో పాటు, కొలెస్ట్రాల్ మోతాదులు తగ్గుతాయి. అధిక రక్తపోటు, ఇన్‌ఫ్లమేషన్ తగ్గి, జీర్ణశక్తి మెరుగు పడుతుంది.

బెల్లం: కొలెస్ట్రాల్‌ను తగ్గించి, అధిక శరీర బరువు మరింత పెరగకుండా నియంత్రించే బెల్లం ఊపిరితిత్తుల ఆరోగ్యానికి కూడా దోహదపడుతుంది.

వేరుశనగలు: పీచు, మెగ్నీషియం, ఇనుము, జింక్ మొదలైన ఖనిజ లవణాలు, బి, కె విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు వీటిలో ఎక్కువ. వేరుశనగలతో గ్లైసెమిక్ ఇండెక్స్ తగ్గి మధుమేహం అదుపులో ఉంటుంది. వీటిలోని విటమిన్ ఇ, గుండె జబ్బుల నుంచి రక్షణ కల్పిస్తుంది.

యాలకులు: రక్తపోటు తగ్గి, గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. దీన్లో క్యాన్సర్ వ్యతిరేక, బ్యాక్టీరియా వ్యతిరేక గుణాలు ఎక్కువగా ఉంటాయి. మరీ ముఖ్యంగా నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ వ్యాధిగ్రస్థులకు వేరుసెనగలు ఎంతో మేలు చేస్తాయి.



పసందైన పొంగలి

సుప్రసిద్ధమైన దక్షిణ భారతీయ వంటకమైన పొంగలి, బియ్యం, పెసరపప్పు, జీలకర్ర, మిరియాలు, ఇంగువ, కరివేపాకు, అల్లంతో తయారవుతుంది. వీటిలో పోషకాలు ఏవంటే...

పెసరపప్పు: ఈ పప్పుతో మధుమేహం నియంత్రణతో పాటు, కాలేయం దెబ్బతినకుండా రక్షణ దక్కుతుంది. వ్యాధినిరోధకశక్తి మెరుగు పడుతుంది. పెసరపప్పులో మాంసకృత్తులు, పీచు, ఫోలేట్, విటమిన్ కె, సిలు ఎక్కువ. కీలకమైన పెప్టైడ్స్, పాలీఫినాల్స్ మొదలైన సమ్మేళనాలు కూడా సమృద్ధిగా దొరుకుతాయి.

ఇంగువ: జీర్ణ సంబంధ సమస్యలైన పొట్ట నొప్పి, పేగుల్లోని పరాన్నజీవులు, కడుపుబ్బరంతో పాటు ఉబ్బసం, బ్రాంకైటిస్, కోరింత దగ్గులకు ఇంగువ ఔషధంలా ఉపయోగపడుతుంది.

కరివేపాకు: కార్బజోల్ ఆల్కలాయిడ్స్‌ను సమృద్ధిగా కలిగి ఉండే కరివేపాకుకు మధుమేహాన్ని తగ్గించే గుణాలు కూడా ఉంటాయి. అలాగే నాడులను కాపాడే స్వభావం కూడా ఉంటుంది. కరివేపాకుతో జీర్ణసంబంధ సమస్యలతో పాటు, పైల్స్, ఎడీమా, ఒళ్లు నొప్పులు కూడా తగ్గుతాయి.

అల్లం: ఎన్నో వేల సంవత్సరాలుగా అధిక రక్తపోటు, దగ్గు, జలుబు, కీళ్ల నొప్పులు, ఇతరత్రా ఇన్‌ఫ్లమేటరీ సమస్యల చికిత్సల్లో అల్లాన్ని ఉపయోగిస్తున్నారు.

బలవర్ధకమైన బెల్లం పాయసం

కొత్త బియ్యం, కొత్త తాటి బెల్లంతో తయారుచేసే బెల్లం పాయసం సంక్రాంతి నాడు వండుకునే తీపి పిండివంటకం. వీటిలోని పోషకాల గురించి తెలుసుకుందాం!

తాటి బెల్లం: ఈ సహజసిద్ధ తీపి పదార్థంలో ఎన్నో పోషకాలుంటాయి. శక్తి పెరగడంతో పాటు, జీర్ణశక్తి మెరుగు పడుతుంది. మైగ్రెయిన్ నొప్పులు తగ్గుతాయి. బరువు తగ్గడంలో సహాయపడుతుంది. కీళ్లనొప్పులు, నెలసరి నొప్పులు తగ్గుతాయి. అల్జీమర్స్ లాంటి నాడీక్షీణత వ్యాధులను నయం చేయడంలో తాటి బెల్లం కీలక పాత్ర పోషిస్తుంది.

పండుగ వేళల్లో మనం భిన్నమైన పిండి వంటలతో కమ్మని రుచులకే ప్రాధాన్యమిస్తాం. కానీ నిజానికి ప్రత్యేకించి సంక్రాంతి పండుగ నాటి పిండివంటలు అంతకు మించిన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. కాబట్టి ఆత్మన్యూనతకు గురి కాకుండా, బరువు పెరిగిపోతాయమనే భయం లేకుండా పండుగ నాటి పిండిపదార్థాలను ఆస్వాదించాలి. అయితే అతి సర్వత్రా నష్టదాయకమే! కాబట్టి పరిమితంగా ఆస్వాదించడం మర్చిపోకూడదు. మరీ ముఖ్యంగా మధుమేహులు ఒకట్రెండు తీపి పదార్థాలకే పరిమితం కావాలి. పండుగ విందుల్లో ఇలాంటి సూపర్ ఫుడ్స్‌ను జోడించుకోవడం ద్వారా అటు సంప్రదాయాన్నీ, ఇటు పోషణనూ సమంగా సమన్వయం చేసుకోవాలి. అలాంటప్పుడే పండుగ వేడుకల ప్రయోజనాలను సంపూర్తిగా అందుకోగలుగుతాం!

బలవర్ధకమైన బెల్లం

చక్కెరను బెల్లంతో భర్తీ చేయడం అన్నివిధాలా ప్రయోజనకరమే! ఈ సహజసిద్ధ తీపిపదార్థంలో ఇనుము, మెగ్నీషియం, పొటాషియం ఎక్కువగా ఉంటాయి. బెల్లంతో పిండివంటలకు ప్రత్యేకమైన రుచితో పాటు పోషకాలు కూడా సమకూరతాయి.

కమ్మని కుంకుమ పువ్వు

రుచి, పోషకవిలువలను పెంచే కుంకుమ పువ్వును తీపి వంటకాల్లో విరివిగా వాడుతూ ఉంటాం. వీటిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు నొప్పులు వాపులను తగ్గిస్తాయి. రుచి, ఆరోగ్యం పరంగా ప్రయోజనకరంగా ఉండే కుంకుమ పువ్వు ఖరీదే అయినప్పటికీ పండుగ సందర్భాల్లో తప్పనిసరిగా వాడుకోవాలి.

దారుఢ్యాన్ని పెంచే నట్స్

బాదం, వాల్‌నట్స్, పిస్తాల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, మాంసకృత్తులు, పోషకాలు ఉంటాయి. కాబట్టి తీపి వంటకాల్లో వీటిని ఎక్కువగా ఉపయోగించుకోవాలి. పండుగ పనుల్లో తీరిక లేని పనులతో అలసటకు లోనవకుండా, రోజంతా అప్పుడప్పుడూ నట్స్‌ను తింటూ ఉంటే, నిస్సత్తువ ఆవరించకుండా ఉంటుంది.

పొట్టు తీయని ధాన్యం

సజ్జలతో, జొన్నలు లాంటి పొట్టుతీయని వాటినే పిండివంటలకు ఉపయోగించడం ఉత్తమం. వీటిలో పీచుతో పాటు పోషకాలు కూడా ఎక్కువగా ఉంటాయి. దాంతో జీర్ణశక్తి మెరుగ్గా ఉంటుంది. పండుగ కార్యకలాపాలన్నింట్లో చురుగ్గా పాల్గొనే శక్తి సమకూరుతుంది.

ముత్యాల ముగ్గు





అరుణ కుమారి
కడప

27 చుక్కలు
5 వరుసలు
సరిచుక్క

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
మంగళవారం | 14-1-2025 | పేజీలు: 8+8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 22 సంచిక (Issue) : 14
శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, పుష్యమాసం, బహుళపక్షం; తిథి: పాడ్యమి తె. 3.21 తదుపరి విదియ; నక్షత్రం: పునర్వసు ఉ. 10.17 తదుపరి పుష్యమి; వర్జ్యం: రా.6.20-7.57; దుర్ముహూర్తం: ఉ.9.04-9.49, రా.10.11-11.01; అమృతఘడియలు: ఉ.7.55-9.29, తె.4.01-5.37; రాహుకాలం: మ.3.00-4.30; సూర్యోదయం:6.52; సూర్యాస్తమయం: 5.56
ఖమ్మం సిటీ
Khammam | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

ఘనంగా భోగి వేడుకలు

- పలు చోట్ల పాల్గొన్న ప్రముఖులు
- నేడు మకర సంక్రాంతి ఉత్సవాలు
- బంధుమిత్రులతో కళకళలాడుతున్న పల్లెలు 2


దమ్మపేటలో భోగిపండ్లు పోస్తున్న దృశ్యం

ముక్కోటి టికెట్ల ఆదాయం రూ.34.77లక్షలు



భద్రాచలం, జనవరి 13(ఆంధ్రజ్యోతి): భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తరద్వార దర్శనం సమయంలో భక్తులు టికెట్ల కొనుగోలు ద్వారా దేవస్థానానికి రూ.34,77,750 ఆదాయం సమకూరింది. 2023-24 ముక్కోటి సమయంలో రూ.28,79,750 ఆదాయం రాగా ఈసారి గతేడాదికంటే రూ.6లక్షల ఆదాయం అదనంగా వచ్చినట్లు దేవస్థానం అధికార వర్గాలు తెలిపారు.

ఏపీకి బారులు తీరిన జనం



- సరిహద్దులకు తరలిన తెలంగాణ పందెపు రాయుళ్లు 2
- చేతులు మారిన లక్షలాది రుపాయలు
- ఇరు రాష్ట్రాల సరిహద్దుల్లో భారీగా నిలిచిన ట్రాఫిక్

పండుగ పూట విషాదం

- రోడ్డు ప్రమాదంలో తమ్ముడి మృతి 4
- అన్నకు తీవ్ర గాయాలు

పీవో రాహుల్ నోట భద్రాద్రి ప్రశస్తి 2

కవిత రూపంలో జిల్లా ఖ్యాతి వర్ణన

జిల్లాలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు కృషి

- సంక్షేమ పథకాలు సద్వినియోగం కావాలి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేయడమే లక్ష్యం
- మంచుకొండ ఎత్తిపోతలతో రఘునాథపాలెం మండలం సస్యశ్యామలం: వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- గ్రామసభల ద్వారానే సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక: మంత్రి పొంగులేటి
- పంచాయతీ ఎన్నికలు కాంగ్రెస్‌కు ఏకగ్రీవం కావాలి: మంత్రి కోమటిరెడ్డి
- చిన్ననీటి పారుదల పథకాలకు ప్రాధాన్యం: మంత్రి ఉత్తమ్
- రఘునాథపాలెం మండలంలో 'మంచుకొండ' ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన


మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి


మంచుకొండ లిఫ్టుకు శంకుస్థాపన చేస్తున్న భట్టి, పొంగులేటి, తుమ్మల, ఉత్తమ్, కోమటిరెడ్డి

ఖమ్మం(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)/రఘునాథపాలెం, జనవరి 13(ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లాలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు కృషిచేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. సమాజంలో అన్ని వర్గాల సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రఘునాథపాలెం మండలం మంచుకొండ వద్ద రూ.66.33కోట్లతో చేపట్టిన 'మంచుకొండ' ఎత్తిపోతల పథకానికి సోమవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ జిల్లాల విభజన అనంతరం పరిశ్రమలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లావైపు వెళ్లాయన్నారు. దాంతో ఖమ్మం జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఖమ్మం జిల్లా పూర్తిగా వ్యవసాయాధారిత జిల్లాగా ఉందని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సి ఉందని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం కుంటుపడిందన్నారు.

రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రజలు మార్పు కోసం రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం అధికారంలోకి తెచ్చారని, గ్రామసభల్లో నాలుగు పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం, సాగుచేసే రైతుకు రైతు భరోసా, భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలు అందిస్తున్నామన్నారు. ప్రజల మద్దతు తమ ప్రభుత్వానికి ఉండాలని కోరారు.

చిన్ననీటి పారుదల పథకాలకు ప్రాధాన్యం: మంత్రి ఉత్తమ్

రాష్ట్ర ప్రభుత్వం చిన్ననీటి పారుదల పథకాలకు ప్రాధాన్యతనిస్తోందని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కాళేశ్వరం, సీతారామ, పాలమూరు వంటి పథకాలు వేల కోట్లతో నిర్మించినా ఒక్క ఎకరానికి కూడా నీరివ్వలేకపోయారని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే సీతారామ లింక్‌కెనాల్ పూర్తిచేసి మూడు ఎత్తిపోతల పథకాలు ప్రారంభిచామన్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల పట్టుదల గల మనిషని, ఇచ్చిన మాట ప్రకారం సంక్రాంతికి మంచుకొండ ఎత్తిపోతలకు శంకుస్థాపన చేయాలని గట్టిగా కోరడంతో ఈ రోజు ఆ కార్యక్రమం పూర్తి చేశామన్నారు. ఉగాదికి ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తిచేసి నీరు అందించాలన్నదే తమ లక్ష్యమన్నారు. ప్రజా ప్రభుత్వంలో తామంతా 24గంటలు కష్టపడి పనిచేస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో కోటి 53లక్షల మె.ట. ధాన్యం రైతులకు 66.70 లక్షల ఎకరాల్లో పండించారని, ఈ ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి బోనస్ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మఇళ్లు అందిస్తున్నామని, రైతుభరోసా కింద రూ.12వేలు ఇందిరమ్మ ఆత్మీయభరోసా కింద వ్యవసాయకూలీలకు రూ.12వేలు అందిస్తున్నామని తెలిపారు.సామాజిక న్యాయానికి, అభివృద్ధి, (మిగతా 2వ పేజీలో)

జిల్లాను సస్యశ్యామలం చేయడమే లక్ష్యం

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



సభలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది నియోజకవర్గాలను సస్యశ్యామలం చేయడమే తన లక్ష్యమన్నారు. గత ప్రభుత్వంలో కాళేశ్వరం, సీతారామ, పాలమూరు వంటి ప్రాజెక్టులకు లక్షల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీరందించలేదన్నారు. తక్కువ ఖర్చుతో రైతులకు సాగునీరు అందించే కార్యక్రమాలను సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో చేపట్టడం గర్వంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు సాగునీరందించి వ్యవసాయం ముందుకు తీసుకెళ్లడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేస్తూ క్రమశిక్షణతో తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు. గతంలో నిరుపయోగంగా ఉన్న సీతారామ ప్రాజెక్టును ఉపయోగంలోకి తీసుకొస్తూ ఏన్కూరు లింక్‌కెనాల్ ద్వారా గోదావరి జలాలను వైరాకు అనుసంధానం చేయగలిగామన్నారు. ఏడాది కాలంలోనే ఇది సాధ్యమైందన్నారు. పాలేరు లింక్‌కెనాల్‌తో పాటు సత్తుపల్లి ట్రంక్ నిర్మాణం పూర్తయితే వచ్చే ఖరీఫ్‌కు సాగునీరు అంది తీరుతుందన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని ఉగాదినాటికి పూర్తిచేసి రైతులకు నీరివ్వాలన్నదే తన లక్ష్యమన్నారు. మంచుకొండ ఎత్తిపోతలకు నిధులు మంజూరు చేసినందుకు ఉపముఖ్యమంత్రి భట్టి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

నిరుపేదలకే సంక్షేమ పథకాలు

- గ్రామసభలే లబ్ధిదారుల ఎంపికకు వేదికలు
- పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలి
- కొత్త సంక్షేమ పథకాల అమలుపై ఖమ్మం కలెక్టరేట్‌లో సమీక్ష 4
- హాజరైన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి, కోమటిరెడ్డి, ఉత్తమ్





ఇందిరమ్మ నమూనా ఇంటిని ప్రారంభిస్తున్న మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి

పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

- గత పదేళ్లలో పేదవాడి కలలు కల్లలయ్యాయి
- ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు నెరవేరుస్తున్నాం
- రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కూసుమంచిలో ఇందిరమ్మ నమూనా ఇల్లు ప్రారంభం

కూసుమంచి, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కూసుమంచిలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్‌హౌస్‌ను సోమవారం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీజతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ గత పదేళ్లకాలంలో పేదోడి చిరకాల స్వప్నమైన సొంతింటి కల కలగానే మిగిలిపోయిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో లక్ష ఇళ్లు కూడా ఇవ్వలేకపోయారని విమర్శించారు. ప్రజలు అభివృద్ధి కోసం మార్పు కోరుకొని ఇందిరమ్మ రాజ్యానికి పట్టం కట్టారన్నారు. అందుకనుగుణంగానే ప్రజాప్రభుత్వం పేదవాడి కల నెరవేర్చేందుకు కృషిచేస్తోందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా క్రమశిక్షణ పాటిస్తూ మొదటి ఏడాదిలోనే 4.50లక్షల ఇళ్లు నిర్మించాలని దృఢ సంకల్పంతో ఉన్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇళ్లు ఇస్తామన్నారు. ఇంటినిర్మాణానికి గ్రీన్‌ఛానల్ ద్వారా పెండింగ్ లేకుండా బిల్లులు చెల్లిస్తామన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి నాలుగు విడతల్లో రూ.5లక్షలు (మిగతా 2వ పేజీలో)

ఖమ్మం ఏఎంసీ చైర్మన్‌గా యరగర్ల

- వైస్ చైర్మన్‌గా తల్లాడ రమేష్
- కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

ఖమ్మం (ఆంధ్రజ్యోతిప్రతినిధి)/ఖమ్మం మార్కెట్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి వీ వెంకటాయపాలేనికి చెందిన యరగర్ల హనుమంతరావు ఎంపికయ్యారు. వైస్‌చైర్మన్‌గా తల్లాడ రమేష్‌తో పాటు మొత్తం 18మంది పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వ కార్యదర్శి ఎం.రఘునందన్‌రావు సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవిని పలువురు నేతలు ఆశించినా బీసీ వర్గానికి చెందిన హన్మంతరావు పేరును వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలతోపాటు ఖమ్మం నియోజకవర్గంలోని పలువురు నేతలు సిఫారసు చేశారు. రైతుగా, రాజకీయ నాయకుడిగా వివాద రహితుడిగా గుర్తింపు ఉన్న హన్మంతరావుకే అందరూ మద్దతు తెలపడంతో చైర్మన్‌గా ఆయననే అధిష్ఠానం ఫైనల్ చేసింది. ఇక వైస్‌చైర్మన్‌గా తల్లాడ రమేష్, సభ్యులుగా బానోతు రమేష్, రెంటాల ప్రసాద్, వడ్లమూడి శైలజ, వెనిగండ్ల బాబురావు, షేక్ లతీఫ్, తమ్మిన్ని నాగేశ్వరరావు, అగడాల నర్సింహారావు, చెరుకూరి సీతారాములు, అంగోతు చిట్టిబాబు, బానోతు భీమానాయక్, మొర్రిమేకల నాగేశ్వరరావు, బోజెడ్ల సత్యనారాయణతో పాటు వీ వెంకటాయపాలెం సొసైటీ అధ్యక్షుడు, జిల్లా మార్కెటింగ్ అధికారి, జిల్లా వ్యవసాయాధికారి, (మిగతా 2వ పేజీలో)


హన్మంతరావు

ఇంటినుంచి వెళ్లిన యువకుడి అదృశ్యం

- హైదరాబాద్ నుంచి వస్తున్న అన్నకోసం వెళ్లిన సంజయ్
- తనను చంపుతున్నారంటూ వాయిస్ మెసేజ్
- ఆందోళనలో కుటుంబ సభ్యులు 4
- గాలిస్తున్న పోలీసులు


గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

వైభవంగా గోదాదేవి కల్యాణం

- భద్రాద్రిలో భక్తుల సందడి
- తాతగుడిలో రామయ్యకు రాపత్తుసేవ
- సంక్రాంతి సందర్భంగా నేడు రామయ్యకు రథోత్సవం

భద్రాచలం, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం గోదాదేవీ కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రామాలయంలోని నిత్య కల్యాణ మండప వేదికలో శ్రీరంగనాథుడు, గోదాదేవీల కల్యాణం సంప్రదాయబద్ధంగా అర్చక స్వాములు నిర్వహించారు. వరుసగా సెలవు దినాలు రావడంతో భద్రాద్రి రామాలయంలో సోమవారం భక్తుల సందడి నెలకొంది. స్వామివారికి (మిగతా 2వ పేజీలో)

ఏపీకి బారులు తీరిన జనం

- సరిహద్దులకు తరలిన తెలంగాణ పందెపురాయుళ్లు
- చేతులు మారిన లక్షలాది రుపాయలు
- ఇరు రాష్ట్రాల సరిహద్దులో భారీగా నిలిచిన ట్రాఫిక్


నెమలిలో పందేలను తిలకిస్తున్న జనం

వైరా/బూర్గంపాడు/అశ్వారావుపేట, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని బోగిపండుగ అయిన సోమవారం వైరా ప్రాంత ప్రజలు ఏపీలోని ఎన్టీఆర్ జిల్లాకు బారులు తీరారు. కొంతమంది ఏలూరు, భీమవరం తదితర ప్రాంతాలకు తరలివెళ్లారు. వైరాకు సరిహద్దులో ఉన్న ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలంలోని నెమలి, ఊటుకూరులకు వైరా ప్రాంత ప్రజలు ఎక్కువగా తరలివెళ్లి కోడి పందేలు ఇతర పోటీల్లో పాలుపంచుకున్నారు. మరికొంతమంది తిరువూరు, వత్సవాయి, విజయవాడ, గన్నవరం, భీమవరం, ఏలూరు తదితర ప్రాంతాలకు వేకువజాము నుంచే కార్లు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. మంగళ, బుధవారాల్లో కూడా వైరా ప్రాంత ప్రజలు ఏపీకి బారులు తీరనున్నారు. గ్రామాల్లో ఇళ్ల వద్ద సంక్రాంతి పండుగను జరుపుకొని ఆతర్వాత ఏపీలోని జరిగే కోడిపందేలు ఇతర జూదాలకు వెళ్లనున్నారు.

సంక్రాంతి సంబురాల పేరిట ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన మండలాల్లో కోడిపందేలు జోరుగా నిర్వహించారు. సరిహద్దు ప్రాంతాల్లో జరిగే కోడి పందేలు వేసేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు సరిహద్దు జిల్లాలోని మహబూబాబాద్, ములుగు జిల్లాలలోని పలు మండలాల నుంచి వేల సంఖ్యలో పందెం రాయుళ్లు, పందేలు చూసేందుకు ప్రజలు వేల సంఖ్యలో తరలివచ్చారు. తెలంగాణలోని బూర్గంపాడు మండల సరిహద్దు ప్రాంతం ఆంధ్రాలోని కుక్కునూరు మండల పరిధిలోని ఏలేరుతో పాటు చీరవెల్లి, దామరచర్ల, కుక్కునూరు గ్రామాల్లో కోడి పందేలు నిర్వహణకు పొలాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కోడి పందేలతో పాటు పేకాట, గుండాట, ఇతర జూదం పెద్ద ఎత్తున సాగాయి.

ఇక్కడి సొమ్ము.. అక్కడి జూదం...

కాగా ఆంధ్రాలో జరుగుతున్న కోడి పందేలు, పేకాటలో ఎక్కువగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపాడు, భద్రాచలం, అశ్వాపురం, పాల్వంచ, ములకలపల్లి, మణుగూరు మండలాలతో పాటు పలు మండలాలకు చెందిన వారు డబ్బులు పోగొట్టుకున్నారని సమాచారం. పేకాట స్థావరాల వద్ద పందెం రాయుళ్లకు ఇబ్బంది కలగకుండా కొందరు మినీ ఏటీఎం ఏర్పాటు చేశారు. సరిహద్దున ఉన్న మండలాల్లో సాగుతున్న కోడి పందేలు, జూదంపై మహిళ సంఘాలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నాయి. బూర్గంపాడు పోలీసులు సరిహద్దులో చెక్‌పోస్టును ఏర్పాటు చేసి పందెం రాయుళ్లను అడ్డుకున్నారు. నాలుగు కోళ్లను సైతం పోలీస్‌స్టేషన్‌కు తరలించి కొంత సమయం తర్వాత విడిచిపెట్టినట్లు సమాచారం.

తెలంగాణాలోని కోడిపందెపు రాయుళ్లు అంతా ఏపీకి తరలివెళ్లిపోయారు. ఏపీలోని జీలుగుమిల్లి, రాసన్నగూడెం, కామయ్యపాలెం, తాటాకులగూడెం, టీ నర్సాపురం, అంకన్నగూడెం, జంగారెడ్డిగూడెం, శ్రీనివాసపురం, బయ్యనగూడెం, కామవరపు కోట, తడికలపూడి, ఏలూరు, చింతలపూడి, కుకునూరు, వేలేరుపాడు మండలాల్లో పోటా పోటీగా భారీ బిర్రులు ఏర్పాటు చేశారు. కోడి పందేలు ఒక్కో బిర్రులో లక్షలాది రూపాయలు చేతులు మారాయి. తెలంగాణ ప్రాంతంలోని అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన వారు, సత్తుపల్లి, కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం ప్రాంతాలకు చెందిన పందెపురాయుళ్ళ కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలపైన వేలాది మంది తరలివెళ్లారు. దీంతో తెలంగాణాలోని సరిహద్దు పల్లెలు దాదాపు ఖాళీ అయ్యాయి.




ఏపీలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన కోడి పందేలు

'ఈత'లో మెరుస్తున్న మోక్షచంద్ర

రాష్ట్రస్థాయిలో రెండు స్వర్ణ పతకాలు


మోక్షచంద్ర శేఖరరావు


పతకం అందుకుంటూ (ఫైల్)

ఖమ్మం స్పోర్ట్స్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): సరదాగా ఈత నేర్చుకుందామన్న ఆ బాలుడి కోరిక రాష్ట్ర పోటీలలో పతకాలు సాధించే దిశగా చేరింది. ఐదేళ్ల క్రితం పాఠశాలలకు వేసవి సెలవులు రావడంతో తన తండ్రితో ఈత నేర్చుకుందామని సాగర్ కాల్వకు వచ్చిన ఆ బుడతడు నీటిలో కొర్రమీను వలే ఈదుతూ సీనియర్ స్విమ్మర్లకే సవాలు విసురుతున్నాడు. కఠోర సాధనతో సాధించలేనిది ఏమీ లేదంటూ నిరూపించాడు నగరానికి చెందిన 11 ఏళ్ల బాలుడు చాపలమడుగు మోక్షచంద్రశేఖరరావు. నిత్యం ఈతలో మెళకువలు నేర్చుకుంటూ అసాధ్యమైన విజయాలని సాధిస్తుండటం విశేషం. ఇటీవల హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో జరిగిన సీఎం కప్ రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో 50 మీటర్ల ఫ్రీస్టైల్, బ్రెస్ట్‌స్ట్రోక్ విభాగాలలో ప్రతిభ చూపి రెండు స్వర్ణ పతకాలు కైవసం చేసుకున్నాడు. అంతేకాకుండా స్విమ్మింగ్‌లో అన్ని విభాగాల్లో ప్రతిభ చూపుతూ ఔరా అనిపిస్తున్నాడు ఆ బాలుడు.

గజగజ వణికే చలిలో ప్రాక్టీస్

ఆరో ఏటనే తన తండ్రి నర్సింహరావుతో కలిసి నగరంలో ప్రవహిస్తున్న ఎన్నెస్పీ కాల్వలో ఈత నేర్చుకోవడం కోసం వచ్చేవాడు. బక్క పలుచని శరీరాకృతితో కేవలం 20 కేజీలలోపే అతని బరువు. పొద్దుపొద్దుగానే చలిలో ఈత నేర్చుకోవడానికి నీటిలోకి దిగి భయంతో గజగజ వణికేవాడు. ఆ వణుకుడు భయంతో ఇక ఈతకు రాడని నిత్యం ఈత కొట్టే స్విమ్మర్లు భావించేవారు. వారందరి అంచనాలను తారుమారు చేసి ఉదయం ఆరు గంటలకే ఈత కొట్టే పాయింట్ వద్దకు చేరుకొని కఠోర సాధన చేసేవాడు. అలా సాధన చేస్తూనే పలు జిల్లా స్థాయి పోటీల్లో రాణిస్తూ తన ప్రతిభను మరింత పెంచుకునే దిశగా సర్దార్ పటేల్ స్టేడియంలోని స్విమ్మింగ్ పూల్‌లో చేరి మెళకువలు నేర్చుకుంటూ రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించే విధంగా తయారయ్యాడు.

పాల్గొన్న మొట్టమొదటి రాష్ట్ర పోటీలోనే ఒకే సారి రెండు స్వర్ణ పతకాలు కైవసం చేసుకోవడంతో అందరి చూపు ఆ బుడతడిపై పడింది. ఇక ఇలాంటి మెరికల్లాంటి క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ ఉందనడంలో సందేహం లేదని పలువురు క్రీడాభిమానులు పేర్కొంటున్నారు.

రైతుల సమస్యలను పరిష్కరించాలి

రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్

ముదిగొండ, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): రైతాంగాన్ని సమస్యల వలయంలోకి నెట్టివేస్తున్న కేంద్రప్రభుత్వం రైతు సమస్యలను పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ డిమాండ్ చేశారు. ముదిగొండ ప్రధాన సెంటర్లో పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో ఖనేరులో రైతుసమస్యలపై దీక్ష చేపట్టిన రైతు నేత జగ్జీత్‌సింగ్ దలైవాల్‌కు మద్దతుగా తెలంగాణ రైతు సంఘం సంయుక్త కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సమస్యలపై రైతులు ఉద్యమం చేయాలని, కేంద్రప్రభుత్వం వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందని ఆరోపించారు. కార్యక్రమంలో ఆసంఘం నాయకులు వాసిరెడ్డి ప్రసాద్, కోలేటి ఉపేందర్, కందుల భాస్కర్‌రావు, బట్టు పురుషోత్తం, రావులపాటి శ్రీనివాసరావు, మంకెన దామోదర్, మందరపు వెంకన్న, శ్రీనివాసరావు, వేల్పుల భద్రయ్య, పుచ్చకాయల లక్ష్మయ్య, లింగయ్య, రైతులు అప్పారావు, ఉపేంద్రరావు, వీరశేఖర్, వెంకట్ పాల్గొన్నారు.

పీవో రాహుల్ నోట భద్రాద్రి ప్రశస్తి

కవిత రూపంలో జిల్లా ఖ్యాతి వర్ణన



భద్రాచలం, జనవరి 13 (ఆంధ్రజ్యోతి) : ఆయన ఓ ఐఏఎస్ అధికారి. తెలుగువాడిగా తెలుగుభాషపై మమకారం. భాషను బతికించాలని తపించేవారిలో ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఒకరు. తన తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కావడం, సహధర్మచారిని కూడా ఉపాధ్యాయురాలే కావడంతో విద్య, విద్యాబోధనపై ఆయనకెంతో మక్కువ. ముఖ్యంగా తెలుగుభాషపై పట్టుండటంతో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూనే మరోవైపు తీరిక వేళల్లో భాషాభిమానాన్ని తనదైన శైలిలో చాటుకుంటూ ఉంటారు. ఈ కోవలోనే గత ఏడాది ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సమయాన ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలపై తనకున్న మక్కువను చాటుతూ వారం రోజుల్లోనే భాషపై పట్టుసాధించి కోయభాషలోనే ప్రసంగించి అందరినీ ఆకట్టుకున్నారు. తాజాగా ముక్కోటి మహోత్సవాల వేళ తొలిసారిగా ఏరు పండుగ సంబరాలను జిల్లా అధికార యంత్రాంగం నిర్వహించిన తరుణంలో మరో సారి రాహుల్ తెలుగుభాషపై ఉన్న తన ఆసక్తిని, జిల్లా ఖ్యాతిని కవిత రూపంలో వర్ణించి పలువురి ప్రశంసలు అందుకున్నారు.

నల్లబంగారం సిరులు పురుడు పోసిన గడ్డలో... మాగాణాపు మాణిక్యాల నిధుల కొనలో... అడవి తల్లి హరిణి కూనల బుడిబుడి అడుగుల్లో, కిన్నెరసాని ఏటిదీవుల ఆహ్లాద పడవ ప్రయాణాల్లో, కనకగిరుల ప్రకృతి రమణీయత కాంచు కాలినడక మార్గాల్లో పర్ణశాల యందు పరిడవిల్లుతున్న పారవశ్యపు పవిత్ర కుటీరాల్లో, అరుదైన అటవీ ఉత్పత్తులు అడుగడుగున అందేటి అంగళ్లతో, భారజల లోహ కాగితపు పరిశ్రమల వెలుగుజిలుగుతో, మట్టి గోడల వెదురు గుంజల తాటాకు తడికల నివాసాలతో అత్యంత వినయం ఆభరణంగా అసమాన ధైర్యమే ఆయుధంగా గల మా ఆదివాసీల అడ్డా అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గోదావరి ఏటి ఒడ్డున తెప్పోత్సవ ఏరు పండగకు స్వాగతం అంటూ అద్భుత వర్ణనతో చేసిన కవిత సంకలనం ఇటీవల జిల్లా కలెక్టర్ జితేష్‌వి పాటిల్‌తో సహా పలువురు అధికారులు, భాషాభిమానులు, పర్యాటకులను ఆకట్టుకుంది.సంక్రాంతి సమయాన ఈ కవిత సంకల్పంను మరోసారి పాత్రికేయులకు విడుదల చేశారు.

నేడు లక్ష్మీనరసింహాస్వామి నిశ్చయతాంబూలం



కరకగూడెం, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కుర్నవల్లి పంచాయతీలోని ప్రధాన రహదారి నుంచి సుమారు 8కిలో మీటర్ల దూరంలోని కారడవిలో 70ఏళ్ల క్రితం స్వయంభూగా కొలువుతీరిన సువర్ణగిరి జ్వాలా లక్ష్మీనరసింహాస్వామికి ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో మంగళవారం అంగరంగ వైభవంగా నిశ్చయ తాంబూల మహోత్సవం జరగనుంది. ఈ సందర్భంగా మకర సంక్రాంతి పండుగ రోజున సర్వ అలంకరణ బూషితుడై భక్తులకు దర్శనమిస్తాడు. సాయంత్రం వనం నుంచి కుర్నవల్లి, కరకగూడెం పురవీధులలో ఊరేగింపు నిర్వహిస్తారు. రాత్రి 9గంటల వరకు కుర్నవల్లిలో స్వామి వారి మండపంపై పూజాకార్యక్రమాలు నిర్వహించి.. మంగళవారం రాత్రి 9-09గంటల సమయంలో సువర్ణగిరి జ్వాలా లక్ష్మీనరసింహా స్వామికి, ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీలతో కల్యాణ నిశ్చయ మహోత్సవం నిర్వహిస్తారు. ఈ మహోత్సవాన్ని వీక్షించేందుకు కరకగూడెం మండలంతో పాటు, పినపాక, ఆళ్ళపల్లి, గుండాల మండలాల నుంచి భారీగా భక్తులు వస్తారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త రవితేజ పూర్తి ఏర్పాట్లను చేశారు. పూజారి ఉల్లి సరింహాచారి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేస్తారు.


ఆర్థిక సాయం చేస్తున్న పూర్వవిద్యార్థులు

మానవత్వం చాటుకున్న పూర్వ విద్యార్థులు

- వంటమనిషికి రూ.83వేల ఆర్థికసాయం

వైరా, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): తమకు వంట చేసి వడ్డించిన ఓ వంటమనిషికి కృతజ్ఞతగా పూర్వవిద్యార్థులు ఆర్థికసాయం చేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. సోమవారం వైరాలో ఉన్న వంట మనిషి బుడాన్‌కు పూర్వవిద్యార్థులు రూ.83వేలు ఆర్థికసాయం చేశారు. ఏన్కూరులోని తెలంగాణ గురుకుల బాలుర పాఠశాలలో వంట మనిషిగా బుడాన్ పనిచేశారు. ఆసమయంలో అక్కడ విద్యార్థులుగా ఉన్న వారు ప్రస్తుతం ఆర్థిక కష్టాల్లో ఉన్న బుడాన్ కుటుంబం గురించి తెలుసుకున్నారు. అప్పటి పూర్వవిద్యార్థులు బుడాన్ ఆర్థిక కష్టాల గురించి చలించి తమ అసోసియేషన్ తరఫున రూ.83వేలు ఆర్థికసహాయాన్ని సోమవారం వైరాలో అందజేశారు. అసోసియేషన్ సభ్యులు సీహెచ్.వెంకన్న ఏఈఎం జోగారావు, బి కృష్ణయ్య, డి రమణ, ఎం.రఘు, కేవీ అప్పారావు పాల్గొన్నారు.

ఖమ్మం ఏఎంసీ చైర్మన్‌గా యరగర్ల

(మొదటి పేజీ తరువాయి)

మునిసిపల్ చైర్‌పర్సన్ కూడా సభ్యులుగా వ్యవహరించనున్నారు. చైర్మన్‌గా ఎన్నికైన హనుమంతరావుకు రైతులు, రైతు సంఘాలు, పలు రాజకీయపక్షాల నాయకులు అభినందనలు తెలిపారు.

రైతుల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తా

ఖమ్మం ఏఎంసీ చైర్మన్ యరగర్ల హన్మంతరావు

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో పంటలను అమ్మే రైతుల శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తా.. రైతు కుటుంబంలో పుట్టి రైతులకు సేవ చేయడాన్ని గొప్ప అవకాశంగా భావిస్తున్నా.. ప్రతి రైతుకు గిట్టుబాటు కోసం అహర్నిశలు కృషి చేస్తా.. వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనలతో మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తా.. నాపై నమ్మకముంచి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇచ్చిన మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు..

బయోడేటా

పూర్తి పేరు	: యరగర్ల హన్మంతరావు
స్వస్థలం	: వి.వెంకటాయపాలెం
సామాజికవర్గం	: బీసీ(యాదవ)
తల్లిదండ్రులు	: యరగర్ల వెంకాయమ్మ, పిచ్చయ్య
భార్య	: పద్మ
పిల్లలు	: కుమారుడు సమర్, కుమార్తె సమిత
పుట్టిన సంవత్సరం	: 1975
విద్యార్హత	: (డిగ్రీ)
కుటుంబ నేపథ్యం	: వ్యవసాయం కుటుంబం
రాజకీయ నేపథ్యం	: సర్పంచ్‌గా ఓటమి అనంతరం ఇండిపెండెంట్ ఎంపీటీసీగా విజయం

ఘనంగా భోగి వేడుకలు


ముగ్గుకు రంగులద్దుతున్న మహిళలు


ఖమ్మంలో చిన్నారికి భోగి పండ్లు పోస్తున్న దృశ్యం

ఖమ్మం సాంస్కృతికం, జనవరి 13(ఆంధ్రజ్యోతి) భోగ భాగ్యాలతో తులతూగాలని ఆకాంక్షిస్తూ జిల్లా వ్యాప్తంగా సోమవారం భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు మంత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాల్లో భోగి వేడుకల్లో ప్రజలతో కలిసి పాల్గొన్నారు. దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన సతీమణి మాధురి, ఖమ్మం ఎంపీ రఘురామరెడ్డితో కలిసి పాలేరులోని తన క్యాంపు కార్యాలయం వద్ద భోగి వేడుకల్లో పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తన సతీమణి మల్లు నందినితో కలిసి మధిరలోని తన క్యాంపుకార్యాలయం వద్ద కాంగ్రెస్ శ్రేణులు నిర్వహిచిన భోగి వేడుకల్లో పాల్గొన్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శ్రీసిటీలోని శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జమలాపురం వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తెల్లవారుజామునుంచే..

తెల్లవారుజామునుంచే ప్రజలు భోగి వేడుకలకు శ్రీకారం చుట్టారు. భోగి మంటలు వేయటం, పిల్లలకు భోగి పండ్లు పోయటం, భోగి స్నానాలు ఆచరించటం, ముంగిళ్లలో భోగి ముగ్గులతో సందడి చేశారు. మకర సంక్రాంతి పండుగలో మొదటి రోజున భోగిని ప్రజలు ఆచార సంప్రదాయాలు పాటిస్తూ ఆచరించారు. పిల్లా పెద్దా ఒక్కచోట చేరి భోగి మంటలను వేసి ఉత్సవాలు చేశారు. అనంతరం తలస్నానాలు ఆచరించటంతో పాటు సమీపంలోని ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నపిల్లలకు భోగి పండ్లు పోశారు.

నేడు మకర సంక్రాంతి..

భోగి మరుసటి రోజు మంగళవారం ప్రధాన పండుగైన మకర సంక్రాంతిని జరుపుకుంటారు. ఇళ్ల ముందు పెద్ద పెద్ద ముగ్గులు వేసి రంగులతో అలంకరించటంతో పాటు గొబ్బెమ్మలను అలంకరిస్తారు. సంక్రాంతిని ప్రధానంగా పట్టణాలు, నగరాలకన్నా పల్లెల్లోనే అధికంగా పాటిస్తారు. రైతులకు కొత్తపంట చేతికొచ్చే కాలం కావడంతో ఇళ్లల్లో లక్ష్మీపూజలు నిర్వహించి పాలు పొంగిస్తారు. కొత్తబట్టలు ధరించి దైవ దర్శనం చేసుకొని ఇంటిల్లిపాదీ పిండి వంటలతో విందు భోజనాలు చేస్తారు.

కనుమ రోజు పశువులకు పజులు

సంక్రాంతి మరుసటి రోజున 'కనుమ' పండుగ చేస్తారు. ఆ రోజు పశువులను పూజించటం అనాదిగా వస్తున్న సంప్రదాయం. వ్యవసాయంలో ప్రధాన భూమిక పోషించే పశువులను ఆ రోజు శుభ్రంగా కడిగి వాటిని రంగులతో అలంకరించి వాటికి విశ్రాంతి కల్పించటంతో పాటు దైవస్వరూపంగా భావించి పూజిస్తారు. ఈ ఆచారం నేటికీ పల్లెల్లో పాటిస్తున్నారు.

జిల్లాలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు కృషి

(మొదటి పేజీ తరువాయి)

సంక్షేమానికి ఈప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు.

పంచాయతీ ఎన్నికలు ఏకగ్రీవం కావాలి: మంత్రి కోమటిరెడ్డి

ఖమ్మం జిల్లాకు ముగ్గరు మంత్రులు త్రిమూర్తుల్లా ఉన్నారని, రాష్ట్ర క్యాబినెట్‌లో ఈ ముగ్గరు మంత్రులు కీలకమని తెలిపారు. ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా ఈ జిల్లా అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలో ముందుకు సాగాలన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేయడం ద్వారా ఇక్కడ రైతులకు తక్కువ ఖర్చుతోనే సాగునీరు అందే అవకాశం లభిస్తుందన్నారు. ఇందుకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలకు అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో ఉన్నది ప్రజాపాలన అని, కొడుకు, కూతురు, అల్లుడు పాలన కాదన్నారు. వచ్చే పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా పంచాయతీల్లో కాంగ్రెస్ మద్దతుదారులను గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, మాలోతు రాందాస్‌నాయక్, మట్టా రాగమయి, కోరం కనకయ్య, తెల్లం వెంకటరావు, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు జావీద్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)


ఇందిరమ్మ నమూనా ఇంటిని ప్రారంభిస్తున్న మంత్రి పొంగులేటి

చెల్లిస్తామన్నారు. పునాది తర్వాత రూ.లక్ష, కిటికీల దశ వచ్చాక రూ.1.25లక్షలు, స్లాబ్ దశలో రూ.1.75లక్షలు, ఇల్లు పూర్తయ్యాక మరో లక్ష చెల్లిస్తామని తెలిపారు. క్యాబినెట్ నిర్ణయం మేరకు జనవరి 26నుంచి నాలుగు పథకాలు అమలు చేస్తామని తెలిపారు. అనంతరం మంత్రి కూసుమంచి మండలం దుబ్బతండాలో డబుల్ ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, నియోజకవర్గ ప్రత్యేకఅధికారి రమేష్, హౌజింగ్ పీడీ శ్రీనివాసరావు, పీఆర్ ఈఈ వెంకటరెడ్డి, డీపీవో ఆశాలత, ఇన్‌చార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, పలుశాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా గోదాదేవి కల్యాణం


భద్రాచలం రామాలయంలో భక్తుల సందడి


భానాపురంలో గోదా రంగనాథుల కల్యాణం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించే వివిధ ఆర్జిత సేవల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉచిత దర్శనంలోనూ వేలాదిమంది స్వామివారిని దర్శించుకున్నారు. కాగా నేడు సంక్రాంతి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామికి రథోత్సవం నిర్వహించనున్నారు. ఇదిలా ఉండగా గత నెల రోజులుగా ధనుర్మాసాన్ని పురస్కరించుకొని తిరుప్పావై ప్రవచనాలను చేసిన విజయవాడకు చెందిన డాక్టర్ కొమ్మండూరి రాజ్యలక్ష్మిని దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి ఘనంగా సన్మానించారు. అనంతరం అర్చకులు తమ సంఘం తరఫున శాలువాతో సత్కరించారు.

తాతగుడిలో రాపత్తుసేవ

భద్రాచలం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాపత్తు సేవల్లో భాగంగా సోమవారం తాతగుడిలో రామయ్యకు రాపత్తుసేవ నిర్వహించారు. తొలుత స్వామివారిని ఆలయం నుంచి మేళతాళాలు, భాజభజంత్రీలతో తీసుకొచ్చి వేదికపై ఆసీనులను చేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.


తెలుగు వారి పెద్ద పండగ సంక్రాంతి శుభాకాంక్షలతో...
సోనోవిజన్
సంక్రాంతి డిస్కౌంట్ సేల్
మీరెంతగానో అభిమానించి ఆదరించిన స్క్రాచ్ కార్డ్ స్కీమ్ మళ్ళీ మీకోసం
ప్రతి ₹2000/- కొనుగోలుతో స్క్రాచ్ కార్డ్ పొందండి
₹100/- నుండి ₹1,00,000/-
వరకు తక్షణ నగదు బహుమతి అందకోండి Selected Models
Upto 26000/- క్యాష్ బ్యాక్
పేపర్ ఫైనాన్స్ కొనుగోలుపై, సెలెక్టెడ్ మోడల్స్, షరతులు వర్తిస్తాయి.
Upto 22.5% క్యాష్ బ్యాక్
క్రెడిట్ కార్డ్ కొనుగోలుపై, సెలెక్టెడ్ మోడల్స్, షరతులు వర్తిస్తాయి.
1 EMI Free
షరతులు వర్తిస్తాయి.
FINSERV HDB IDFC FIRST Bank HDFC BANK ICICI Bank AXIS BANK SBI
లోకల్ అడ్రస్ ప్రూఫ్ అవసరం లేకుండా EMI సదుపాయం కలదు షరతులు వర్తిస్తాయి
స్క్రాచ్ కార్డ్ పెద్ద మొత్తంలో గెలుచుకొన్న కొనుగోలుదారులు, అందరికి అభినందనలు
రూ. 1,00,000/- విజేత
శ్రీమతి కటిపిల్ల లక్ష్మీ ప్రసన్న
జక్కంపూడి, విజయవాడ.
9492676389
రూ. 1,00,000/- విజేత
శ్రీ టి. తడి జాన్‌బాబు
గాంధినగర్, విజయవాడ.
6303098798
రూ. 1,00,000/- విజేత
శ్రీ కల్లూరి చంద్రరావు
రెడ్డి హాస్పిటల్ ఎదురు, విశాఖపట్నం.
9866118363
రూ. 25,000/- విజేత
శ్రీ ఎ. ఆదినారాయణ
కె.పి.హెచ్.బి కాలని, హైదరాబాద్.
9959783047
రూ. 25,000/- విజేత
శ్రీ యం.డి. ఇమ్రాన్
బంగారిగడ్డ, మిర్యాలగూడ.
9985385217
రూ. 25,000/- విజేత
శ్రీ డి.యల్.కె రవితేజ రెడ్డి
జగ్గయ్యచెరువు, పిఠాపురం.
9059808148
రూ. 25,000/- విజేత
శ్రీ సి.వి.యస్ సురేష్ బాబు
మగుంట లేఔట్ నెల్లూరు.
9949226248
రూ. 25,000/- విజేత
శ్రీమతి ఎ. కమలావతి
రైల్వే న్యూ కాలని, విశాఖట్నం.
9160896694
రూ. 25,000/- విజేత
శ్రీ బల్లా శ్రీనివాస రావు
బాలెపల్లి మెయిర్‌రోడ్, భీమవరం.
9989955731
రూ. 25,000/- విజేత
శ్రీమతి యల్. పుష్పలత
బిర్లజంక్షన్, విశాఖపట్నం.
8790359058
రూ. 25,000/- విజేత
శ్రీ గాలిదేవర మణికంఠ
గోపన్నపాలెం పోస్ట్, ఏలూరు.
9100285057
రూ. 25,000/- విజేత
శ్రీ పర్లపల్లి రెడ్డి
యం.పి.పి స్కూల్ దగ్గర, కల్లూరు, కర్నూలు.
9493255056
రూ. 25,000/- విజేత
శ్రీ వకలపుడి గోపి
రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి.
9849637738
రూ. 10,000/- విజేత
శ్రీ జి. ప్రశాంత్
నిజాంపేట్, హైదరాబాద్.
9866575776
రూ. 10,000/- విజేత
శ్రీమతి టి. చిట్టెమ్మ
గాంధిపురం, మహిళా యూనివర్శిటీ దగ్గర, తిరుపతి.
6305727386
రూ. 10,000/- విజేత
శ్రీ బచ్చులక్ష్మి శిరీష
భద్రాద్రి, కొత్తగూడెం.
9848878170
LG
Home Theatre
208 Cm (83") Ultra HD 4K OLED
165 Cm (65") Ultra HD 4K QLED
SAMSUNG
SONY
189 Cm (75") LED 4K Ultra UHD
164 Cm (65") LED 4K Ultra HD Smart
Panasonic
LLOYD
108 Cm (43") LED 4K HD
108 Cm (43") Ultra 4K Google LED
TCL
Haier
LG
108 Cm (43") 4K Google LED
108 Cm (43") UHD Google LED
108 Cm (43") UHD 4K Smart LED
iPhone
16, 16+ Upto 4000/- Cash Back
16 Pro, 16 Pro Max Upto 3000/- Cash Back
Smart WATCH 9/0, 12/0, 12/4 Schemes Available
24/0, 9/0, 12/0 Schemes Available SBI, ICICI, Kotak Credit Cards and Selected Bank Cards (Exchange Bonus)
S-24 Ultra 5G Discount Upto 20000/- Conditions Apply
SAMSUNG
A-55 5G
9/0, 12/0, 24/0 Schemes Available
vivo
5G X-200, X-200 Pro
Upto 10% Cash Back
8/0, 12/0, 24/0 Schemes Available
oppo
5G Reno 13, 13 Pro+
6/0, 8/0, 11/2 Schemes Available
ONEPLUS
5G 12 & 12 Pro
Instant CashBack ICICI Credit Card 12/4 Scheme Available
realme
5G 13 Pro, 13 Pro+
6/0, 8/2, 10/3 Schemes Available
mi Redmi
5G Note 14 Series
6/0, 8/0, 10/2, 12/4 Schemes Available
hp LAPTOP 12/4 Scheme Available
DELL LAPTOP 15/4 Scheme Available
ASUS LAPTOP 12/4 Scheme Available
MacBook LAPTOP 24/0 Scheme Available 10000/- Cash Back
LG
SAMSUNG
Whirlpool
Haier
Side by Side 635 Litres Refrigerator
Side by Side 650 Litres Refrigerator
Frost Free Double Door 235 Litres Refrigerator
Frost Free Double Door 240 Litres Refrigerator
LG
SAMSUNG
BOSCH
IFB
Front Load Automatic Washing Machine 11 KGS
Front Load Automatic AI Ecobubble Washing Machine 12 KGS
Front Load Automatic Washing Machine 6.5 KGS
Top Load Automatic Washing Machine 7 KGS
Conditions Apply
సంక్రాంతి సందర్భంగా మొబైల్ & ల్యాప్‌ట్యాప్స్ పై ప్రత్యేక తగ్గింపు అందరికన్న తక్కువ ధరలు
AMAZON PAY Upto 2000/- CASH BACK Conditions Apply
అందరికన్న తక్కువ ధరలు, నమ్మకమైన సర్వీస్‌తో అందరి అభిమానం పొందిన షోరూం సోనోవిజన్
పర్ణశాల ఎదురు, వైరా రోడ్, ఖమ్మం. 8333924931, 9154281637, 38
కస్బాబజార్, ఖమ్మం. 9246666319, 9154281634
వైరా రోడ్, ఖమ్మం. 9100991709, 9154281635
భద్రాచలం రోడ్డు, రైల్వేస్టేషన్ దగ్గర, కొత్తగూడెం. 9154867825, 26, 27
వి. పార్క్ ఎదురుగా, సీతారాంపురం, జగిత్యాల రోడ్, కరీంనగర్. 8712635843, 44, 45.
వేములవాడ రోడ్, మంకమ్మ తోట, కరీంనగర్ - 8712635841, 42.
ఆర్ & బి సాగర్ రోడ్, Opp. వైష్ణవి గ్రాండ్ హోటల్, మిర్యాలగూడ, నల్గొండ. ఫోన్ : 8712635848, 49, 50
పంజాగుట్ట, హైదరాబాద్. 9246663535, 9440804181, 9154281183, 84
మెట్రోస్టేషన్ దగ్గర, బిగ్‌బజార్ ప్రక్కన, కూకట్‌పల్లి, హైదరాబాద్. 9154281180, 81, 82
హైదర్‌నగర్, మియాపూర్, హైదరాబాద్. 7331149363, 64, 65
మలక్‌పేట, హైదరాబాద్. 9154281187, 8333924932, 33
ఎల్.బి.నగర్, హైదరాబాద్. 9154281188, 8333924940, 41
ప్యారడైస్ కాలని, షాద్‌నగర్, ఫారూఖ్ నగర్, రంగారెడ్డి జిల్లా. ఫోన్ : 8712648701, 02, 03.
గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర, మెట్టుగడ్డ, మహబూబ్‌నగర్ 8712635851, 52, 53

నిరుపేదలకే సంక్షేమపథకాలు

- గ్రామసభలే లబ్ధిదారుల ఎంపికకు వేదికలు
- పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలి
- అనర్హులను ఎంపికచేస్తే అధికారులదే బాధ్యత
- నాలుగు పథకాలకు రూ.45వేల కోట్ల ఖర్చు
- కొత్త సంక్షేమ పథకాల అమలుపై ఖమ్మం కలెక్టరేట్‌లో సమీక్ష
- హాజరైన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి, కోమటిరెడ్డి, ఉత్తమ్

ఖమ్మం, జనవరి 13(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని, అనర్హులను ఎంపిక చేస్తే అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఖమ్మం కలెక్టరేట్‌లో సోమవారం ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించి రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల మంజూరుపై ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి. పాటిల్‌లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. రూ.21వేల కోట్ల రుణమాఫీ చేశామన్నారు. జనవరి 26నుంచి మరో నాలుగు పథకాలను అమలు చేయబోతున్నట్లు తెలిపారు. కొత్తరేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా వంటి పథకాలు ప్రారంభించనున్నామన్నారు. ఈ పథకాలకు రూ.45వేల కోట్లకు పైగా ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి పథకంపై సమగ్రంగా చర్చించి మార్గదర్శకాలు జారీ చేశామన్నారు. లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని గ్రామాల వారీగా గ్రామసభలు నిర్వహించి ఎంపిక చేయాలన్నారు. అక్కడే అర్హులైన వారికి మంజూరుపత్రాలు కూడా ఇవ్వాలని ఆదేశించారు. ఇందిరమ్మ కమిటీల సభ్యులను భాగస్వామ్యం చేయాలన్నారు. ఎంపిక చేసిన జాబితాను జిల్లా మంత్రితో ఆమోదింపచేసుకొని మంజూరు కోసం ప్రభుత్వానికి నివేదించాలన్నారు. ప్రభుత్వ పథకాల పొందిన లబ్ధిదారుల వివరాలతో గ్రామాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయభరోసా వంటి పథకాలు దేశానికి ఆదర్శనమన్నారు. అర్హులను పథకాలు అందించడం, అనర్హులను ఏరివేయడమే గ్రామసభల ప్రధాన బాధ్యత అన్నారు. ఎక్కడా అనర్హులకు ప్రభుత్వ పథకాల్లో అవకాశం కల్పించొద్దన్నారు. అలా జరిగితే అధికారులే బాధ్యత వహించాలన్నారు.




సాగు భూములకు రైతు భరోసా..

సమీక్ష సమావేశంలో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అధికారులు అప్రమత్తంగా ఉంటూ వ్యవసాయ యోగ్యంకాని భూములకు ఎక్కడా పెట్టుబడి సాయం చేరకుండా చూడాలన్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి అర్హుడికి భరోసా అందేలా చూడాలన్నారు. లేఔట్, నాలా, భూ సేకరణ, పరిశ్రమలు, మైనింగ్ భూముల సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ, గ్రామ శాటిలైట్ మ్యాప్ పరిశీలించి పారదర్శకంగా అర్హుల ఎంపిక చేయాలన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు పంట వేసినా, వేయకపోయినా రైతుభరోసా అందుతుందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఏడాదికి రూ.12వేల సహాయం అందిస్తామని తెలిపారు



26 నుంచి నాలుగు పథకాలకు శ్రీకారం

రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ సందర్భంగా 4 పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. దీనికి సంబంధించిన విధివిధానాలను క్యాబినెట్ ఆమోదించిందన్నారు. ప్రభుత్వ ఆలోచనలను అధికారులు పక్కాగా అమలు చేయాలని సూచించారు. ఎక్కడా ఎటువంటి తప్పు జరగడానికి వీలు లేదన్నారు. నాలుగు కార్యక్రమాలకు సంబంధించి గ్రామసభలు నిర్వహించి అర్హుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలన్నారు. ప్రతి గ్రామ సభలో ఈ పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని ప్రజలకు వివరించాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో పేదలకు కులమతాలకు అతీతంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ప్రస్తుతం 4లక్షల 50 వేల ఇళ్లు ఇస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.



అనర్హులకు ఇస్తే చర్యలు

ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి, ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా అమలు చేయబోతున్న నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా గ్రామసభల్లోనే ఎంపిక చేయాలని సూచించారు. ఎక్కడైనా అనర్హులను ఎంపికచేస్తే జిల్లా కలెక్టర్ల నుంచి కింది స్థాయి అధికారుల వరకు చర్యలుంటాయని హెచ్చరించారు. ఎవరి సిఫార్సులకు, ప్రలోభాలకు లొంగవద్దని సూచించారు. జాబితాలు కచ్చితంగా ఉంటేనే ఇన్‌చార్జ్ మంత్రిగా సంతకం పెడతానని స్పష్టం చేశారు. రాబోయే 10 రోజులు అధికారులు గ్రామాలలో ఉండి అర్హులను ఎంపిక చేయాలని, ఎక్కడ పొరపాటు జరగకుండా పకడ్బందీగా కార్యక్రమాలను అమలు చేయాలన్నారు.



ఒక్కొక్కరికి 6 కిలోల సన్నబియ్యం

నీటి పారుదల, పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలందరికీ రేషన్‌కార్డులపై ఒక్కొక్కరికి 6కేజీల సన్నబియ్యం ఇవ్వబోతున్నామని తెలిపారు. ఇందుకోసం రూ.11నుంచి 12వేల కోట్లు ఖర్చుచేస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో భారీగా నిధులు ఖర్చు చేసి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, అధికారులు ఈ విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ నాయకత్వంలో తొలిసారి ఆహారభద్రత చట్టాన్ని ప్రవేశ పెట్టామని, నూతన రేషన్ కార్డుల జారీ, కార్డులలో నూతన సభ్యుల నమోదు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. కొత్తరేషన్ కార్డుల జారీ అంశంలో అధికారులు మానవతా దృక్పథంతో పని చేయాలన్నారు.

సమీక్ష సమావేశంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను విజయవంతంగా అమలు చేసేందుకు డేటా చాలా కీలకమన్నారు. అధికారులు వివరాలు సరిగ్గా నమోదు చేస్తేనే ఈ కార్యక్రమాలు విజయవంతమవుతయన్నారు. మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న బ్యాంకుల్లో గిరిజనేతరులకు రుణాలు కూడా అందడం లేదన్నారు. దీనిని పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, మాలోతు రాందాస్‌నాయక్, మట్టా రాగమయి, కోరం కనకయ్య, తెల్లం వెంకటరావు, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్‌వి పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఐటీడీఏ పీవో బి. రాహుల్, ఖమ్మం సీపీ సునీల్‌దత్, కొత్తగూడెం ఎస్పీ రోహిత్‌రాజు, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, ఉమ్మడి జిల్లాల ప్రజాప్రతినిధులు, ఉమ్మడి జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు సంక్షేమపథకాల లబ్ధి చేకూర్చాలి

ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యే వినతి

ఖమ్మం కలెక్టరేట్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): ఈనెల 26 నుంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలకు ఏజెన్సీ ప్రజలకు, అర్హులైన వారికి ప్రయోజనం చేకూరేలా చూడాలని పలువురు ప్రజాప్రతినిధులు కోరారు. సోమవారం ఖమ్మం కలెక్టరేట్‌లో ఈనెల 26 నుంచి అమలు చేయనున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాల అమలుకోసం ఉమ్మడిఖమ్మం జిల్లా సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునేందుకు ఆయా నియోజకవర్గాల శాసన సభ్యుల అభిప్రాయాలను మంత్రులు కోరారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజాబాహుళ్యంలో ఉన్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు.

రేషన్‌కార్డుల భాగ్యాన్ని కల్పించాలి

మట్టా రాగమయి, సత్తుపల్లి ఎమ్మెల్యే



ఆర్టీసీ, అంగన్‌వాడీ, మునిసిపాలిటీలో పని చేసి రిటైర్డ్ అయిన చిరుద్యోగులకు వెయ్యిలోపే పింఛన్ వస్తుందని దానికి కూడా పెన్షన్ పేరుతో ప్రభుత్వ పథకాలకు అనర్హులను చేస్తున్నారని దీని వలన వారు ఇబ్బందులు పడుతున్నారు. వాస్తవానికి చిరుద్యోగులకు కూడా రేషన్‌కార్డులు, ఇతర పథకాలకు వీరికి కూడా వర్తింప చేయాలి. గతంలో అధికారులు ఏలా పనిచేసినా ప్రస్తుతం నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను నిర్వహించాలి. ప్రభుత్వం ఈ దిశగా ఆలోచించి అర్హులకు అన్ని పథకాలను వర్తించేలా తగిన చర్యలు తీసుకోవాలి.

ఆర్వోఎఫ్ఆర్‌కు అవకాశం ఇవ్వాలి

జారే ఆదినారాయణ, అశ్వారావుపేట ఎమ్మెల్యే



అధిక శాతం ఏజెన్సీలో పట్టాలు లేని రైతులే ఉన్నారు. సాగు చేసుకుంటున్నా ఇప్పటి వరకు ఏలాంటి పథకం వారికి అందలేదు. ఆర్వోఎఫ్ఆర్ కోసం డీఎల్‌సీలో అప్రువల్ పొందిన మెమెలు జారీ చేశారు. వాటిని కూడా ఈ సారి పరిగణలోకి తీసుకోవాలి.

విలీన గ్రామాలకు అవకాశం కల్పించాలి

మాలోత్ రాందాస్ నాయక్, వైరా ఎమ్మెల్యే



వైరా మునిసిపాలిటీలో కొణిజర్ల మండలంలో కొన్ని గ్రామాలను విలీనం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో వారికి అవకాశం కల్పించాలి. ఈ పథకానికి ఇక్కడి రైతు కూలీలకు అవకాశాన్ని కల్పించి ప్రయోజనం చేకూర్చాలి.

అర్హులకు ప్రయోజనం చేకూర్చాలి

కె. సాంబశివరావు, కొత్తగూడెం ఎమ్మెల్యే



ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులకు, సింగరేణి ప్రాంతాల్లో ప్రజలకు భూములకు హక్కు పత్రాలు లేవు. వీటి మూలంగా ప్రభుత్వం అందిస్తున్న ఏ పథకానికి అర్హత కోల్పోతున్నారు. భూములకు కనీసం పొజిషన్ సర్టిఫికెట్లు అందించి వారికి ప్రయోజనం చేకూర్చాలి.

నష్టం కలగకుండా చూడాలి

కోరం కనకయ్య, ఇల్లెందు ఎమ్మెల్యే



ఇల్లెందు, సింగరేణి, ఇతర ప్రాంతాల్లో గిరిజనులు, గిరిజనేతరులు భూములు కొనుగోలు చేసుకుంటున్నా వాటికి ప్రభుత్వ పథకాలేవీ అమలుకావడం లేదు. ఏజెన్సీలో ప్రజలకు పొజిషన్లు సర్టిఫికెట్లు తప్పకుండా ఇవ్వాల్సిందే.

చట్టాలు ఆటంకం కావద్దు

పాయం వెంకటేశ్వర్లు, పినపాక ఎమ్మెల్యే



159, 1/70, పెసా చట్టాల కారణంగా మన్యంలో సంక్షేమ పథకాలు వర్తించడం లేదు. చట్టాలను సవరించడం సాధ్యం కాకపోయినా అక్కడి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అర్హులకు అవకాశం కలిగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

గత ఇళ్లకు అవకాశం కల్పించాలి

తెల్లం వెంకట్రావ్, భద్రాచలం ఎమ్మెల్యే



గత ప్రభుత్వ హయంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారు. పునాదుల స్థాయిలో స్లాబుల స్థాయిలో నిలిచి పోయాయి. కొన్ని పెంకుటిళ్లు వేసుకున్నారు. అలాంటి వారికి కూడా ఈ సారి ఇందిరమ్మ ఇళ్లకు అవకాశాన్ని కల్పించాలి.

క్రైం సమాచారం

పండుగ పూట విషాదం

- రోడ్డు ప్రమాదంలో తమ్ముడి మృతి
- అన్నకు తీవ్రగాయాలు



దుర్గాప్రసాద్ మృతదేహం

మధిర రూరల్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): మధిర మండలం బయ్యారం వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తమ్ముడు అక్కడికక్కడే మృతిచెందగా అన్నకు తీవ్రగాయాలయ్యాయి. మధిర పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌కు చెందిన చిట్టితోట దుర్గాప్రసాద్(16) వరుసకు అన్న అయిన కొమ్ము అజయ్ సోమవారం ఉదయం మధిర నుంచి బయ్యారం గ్రామానికి ద్విచక్రవాహనంపై బయలుదేరారు. బయ్యారంలోని ఓ ఫంక్షన్ వద్ద లైటింగ్, డీజే సౌండ్ సిస్టమ్ వర్క్ చేసేందుకు వెళ్తున్నారు. మార్గమధ్యలో మడుపల్లి-బయ్యారం గ్రామాల మధ్య వీరు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని టిప్పర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దుర్గాప్రసాద్ అక్కడికక్కడే మృతిచెందగా తీవ్రగాయాలైన అజయ్‌ను చికిత్స కోసం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. టౌన్ పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని ప్రమాదానికి కారణమైన టిప్పర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దుర్గాప్రసాద్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రెండు వాహనాల ఢీ.. నలుగురికి గాయాలు



బోల్తా పడిన ట్రాలీ ఆటో

జూలూరుపాడు, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పడమటనర్సాపురం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల సమీపంలో సోమవారం ఆటో-ట్రాలీ ఆటో ఢీకొనడంతో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం కేసుపల్లి గ్రామానికి చెందిన వంశీ, మధు, క్రాంతి ఆటోలో జూలూరుపాడు నుంచి కొత్తగూడెం వైపు వెళుతున్నారు. ఈ క్రమంలో కొత్తగూడెం నుంచి జూలూరుపాడు వైపు వస్తున్న ట్రాలీ ఆటో పడమటనర్సాపురంలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల వద్ద ఎదురుగా వచ్చి ఢీకొంది. ఈ సంఘటనలో కేసుపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులకు, కొత్తగూడేనికి చెందిన మధుకు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించి ప్రమాద వివరాలను నమోదు చేసుకున్నారు. క్షతగాత్రులకు చికిత్స అందించేందుకు 108 వాహనంలో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

శతాధిక వృద్ధురాలి కన్నుమూత



శాంతమ్మ(ఫైల్)

తల్లాడ, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): తల్లాడ మండలం వెంగన్నపేట(గూడూరు)లో సోమవారం వయోభారంతో శతాధిక వృద్ధురాలు తొండపు శాంతమ్మ(102) కన్నుమూశారు. శాంతమ్మకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. శాంతమ్మ భర్త నారాయణ నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారు. పోరాటంలో భర్త నారాయణకు శాంతమ్మ అండగా నిలిచారు.

ఆంబోతు అంతిమ వీడ్కోలు

తల్లాడ, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): మల్లవరం గ్రామంలో సోమవారం మృతిచెందిన ఆంబోతుకు గ్రామస్థులు అంతిమ వీడ్కోలు పలికారు. ట్రాక్టర్‌పై ఆంగోతు కళేబరాన్ని మేళతాళాలు, బాణసంచా కాల్చి పురవీధుల్లో ఊరేగించారు. ప్రతి ఇంటా పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం ఖననం చేశారు.

ఇంటి నుంచి వెళ్లిన యువకుడి అదృశ్యం

- హైదరాబాద్ నుంచి వస్తున్న అన్న కోసం వెళ్లిన సంజయ్‌కుమార్
- తనను చంపుతున్నారంటూ వాయిస్ మెసేజ్
- ఆందోళనలో కుటుంబ సభ్యులు
- గాలిస్తున్న పోలీసులు

ఖమ్మం రూరల్, జనవరి 13(ఆంధ్రజ్యోతి): ఖమ్మం రూరల్ మండలంలో ఓ యువకుడి మిస్సింగ్ మిస్టరీగా మారింది. సోమవారం తెల్లవారుజామున హైదరాబాద్ నుంచి ఖమ్మం వస్తున్న తన అన్నను ఇంటికి తీసుకువచ్చేందుకు వెళ్లిన యువకుడు కనిపించకుండా పోయాడు. ఆపై వాట్సాప్‌లో ఓ ఆటోలో అమ్మాయిని చంపి తీసుకు వెళుతున్నారని, తనను కూడా చంపుతున్నారని పెట్టిన ఆడియో మెసేజ్ కలకలం రేపుతోంది. ఖమ్మం రూరల్ మండలం, రాజీవ్ గృహకల్ప కు చెందిన పందెపు హనుమంతరావు, మమత దంపతులకు జ్ఞానసాయి, సంజయ్ కుమార్ ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్దకుమారుడు జ్ఞానసాయి హైదరాబాద్‌లో ప్రైవేటు ఉద్యోగం చేస్తుండగా చిన్న కుమారుడు సంజయ్ కుమార్ అన్న దగ్గరే ఉంటూ చదువుకుంటున్నాడు. సంజయ్ కుమార్ సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం హైదరాబాద్ నుంచి వచ్చాడు. సోమవారం తెల్లవారుజామున జ్ఞానసాయి కూడా హైదరాబాద్ నుంచి ఖమ్మం వస్తున్నాడు. సోమవారం తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో అన్నను ఇంటికి తీసుకు వచ్చేందుకు సంజయ్ తన ద్విచక్రవాహనంపై ఖమ్మం బస్టాండ్‌కు బయలుదేరాడు. కొంతసేపటికి తనను ఓ ఆటో ఢీకొట్టిందని సంజయ్ కుమార్ తండ్రి హనుమంతరావుకి ఫోన్ చేసి చెప్పాడు. కాసేపటికి సాగర్ కాల్వకట్టపై ఆటోలో ఓ అమ్మాయిని చంపారని, తనను కూడా చంపుతున్నారని తన అన్న జ్ఞానసాయికి ఫోన్‌లో వాయిస్ మెసేజ్ పంపాడు. తర్వాత సంజయ్ కుమార్ ఫోన్ స్విచ్‌ఆఫ్ అయింది. వెంటనే కుటుంబ సభ్యులు, కాలనీ యువకులు మున్నేరు, సాగర్ కెనాల్ కాల్వకట్టపైకి వెళ్లి వెతకగా సంజయ్ కుమార్ తీసుకెళ్లిన ద్విచక్రవాహనం దొరికింది. కాని సంజయ్ కుమార్ మాత్రం కనిపించలేదు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెల్లవారుజాము నుంచి సంజయ్ కుమార్ కోసం గాలిస్తున్నా ఆచూకీ దొరకలేదు.

అంబరాన్నంటిన భోగి వేడుకలు



భోగి వేడుకల్లో మంత్రి పొంగులేటి

కూసుమంచి/ మధిర టౌన్, జనవరి 13(ఆంధ్రజ్యోతి): కూసుమంచిలో భోగిపండుగ వేడుకలు అంబరాన్నంటాయి. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణశాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పంచెకట్టులో సతీసమేతంగా పాల్గొన్నారు. ఆయనతో పాటు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు. సోమవారం తెల్లవారుజామునే ఆరుగంటల ప్రాంతంలో పాల్గొన్నారు. తెలుగు సంస్కృతీ సాంప్రదాయాలు ప్రతిబింబించేలా నిర్వహించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. భోగిమంటలు, హరిదాసు కీర్తనలు, గిరిజన నృత్యాలు, డప్పుచప్పుళ్లతో వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలకు మంత్రి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

భట్టి క్యాంపు కార్యాలయంలో..

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో భోగి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి సతీమణి మల్లు నందిని భోగి మంటలు వెలిగించారు.



డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో భోగి వేడుకలు

మునిసిపల్ ఉద్యోగులకు కనీస వేతన చట్టం అమలుచేయాలి

- టీయూసీఐ(ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర కార్యదర్శి జి. రామయ్య

ఖమ్మం సంక్షేమ విభాగం, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని పురపాలకాలు, నగరపాలకాల్లో పనిచేస్తున్న మునిసిపల్ కార్మికులు వెట్టి చాకిరికి గురవుతున్నారని, కనీస వేతన చట్టం అమలు చేయాలని టీయూసీఐ(ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర కార్యదర్శి జీ రామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఖమ్మంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈనెల 19న మహబూబాబాద్‌లో నిర్వహించే టీయూసీఐ రాష్ట్ర ద్వితీయ మహాసభ కరపత్రాలు, పోస్టర్‌లను ఆవిష్కరించి మాట్లాడారు. మునిసిపాలిటీల్లో కాంట్రాక్టర్ల ద్వారా కార్మికుల గుర్తింపు వేతనాలు పంపిణీ విధానం అమలు చేయటంతో కనీస హక్కుల పరిధిలోకి కార్మికులు రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెట్టి చాకిరి చేస్తూ తక్కువ వయస్సులోనే అనారోగ్యాలకు గురవుతున్నారని, కార్మికులను ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం నెలకు రూ.26వేలు, పీఎఫ్, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ములకలపల్లి లక్ష్మీనారాయణ, కె. శ్రీనివాస్, గురవయ్య, యుగంధర్, ధర్మయ్య, బాబురావు, వీరబాబు, శ్రీను, సరస్వతి, రమ, సుభద్ర, శంకర్, జానీ, లాబిన్, వెంకన్న పాల్గొన్నారు.



కరపత్రాన్ని విడుదల చేస్తున్న రామయ్య

16న మంద కృష్ణమాదిగ రాక

ఏన్కూరు, జనవరి13 (ఆంధ్రజ్యోతి): ఈనెల 16న ఏన్కూరుకు మందకృష్ణమాదిగ రానున్నట్టు ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు యంగల నరేష్ మాదిగ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయిఠాగూర్ ఫంక్షన్‌హాలులో ఉదయం 11గంటలకు జరిగే ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తారన్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో ఎస్సీలోని 59 ఉపకులాలకు సమన్యాయం జరగాలన్నారు. ఎస్సీ వర్గీకరణను రాష్ట్రంలో పటిష్ఠంగా అమలుచేసేందుకు మందకృష్ణ నాయకత్వంలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో మాదిగలతో చేపట్టబోయే లక్షడప్పులు...వెయ్యి గొంతుల సభను జయప్రదం చేయాలన్నారు. ఈసమావేశంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు, బచ్చలకూరి వెంకటేశ్వర్లు , ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు తూరుగంటి అంజయ్య దామర్ల వీరయ్య నాగరాజు, పిల్లలమర్రి రాంబాబు, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

16న ఉమ్మడి జిల్లా ఆర్చరీ ఎంపికలు

ఖమ్మం స్పోర్ట్స్, జనవరి 13(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16న నగరంలోని సర్దార్‌పటేల్ స్టేడియంలో జూనియర్స్ బాలుర, బాలికల ఆర్చరీ ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా ఆర్చరీ అసోసియేషన్ కార్యదర్శి పుట్టా శంకరయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపికచేసి త్వరలో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ జనన ధ్రువీకరణ పత్రంతో ఉదయం 9 గంటలకల్లా స్టేడియానికి చేరుకోవాలని కోరారు.

మాంజా దారం తగిలి బాలుడికి గాయాలు



గాయపడిన బాలుడు

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, జనవరి13(ఆంధ్రజ్యోతి): మాంజా దారం తగిలి బాలుడికి గాయాలు అయిన సంఘటన కొత్తగూడెం టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చిట్టి రామవరానికి చెందిన బాలుడు బాదావత్ తమన్ ద్విచక్రవాహనంపై వెనుక కూర్చొని రామవరం వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో మాంజా దారం ఎడమ కాలుకు తగిలి చిక్కుకొని ముడిపడింది. దీంతో మూడు అంగుళాల వరకు కోసుకుపోయింది. దీంతో ఆ బాలుడి మోకాలుపై నుంచి తీవ్ర గాయం అయ్యి రక్త స్రావం జరిగింది. ఆ బాలుడిని స్థానికుల సహాయంతో కొత్తగూడెం సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తల్లిదండ్రులు తరలించారు.

'డబుల్' కేటాయింపులో అన్యాయం

- మంత్రి ఎదుట దుబ్బతండా మహిళల ఆవేదన

కూసుమంచి, జనవరి 13(ఆంధ్రజ్యోతి): దుబ్బతండాలో పంపిణీ చేసిన డబుల్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు జరిగాయంటూ తండావాసులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎదుట ఆవేదన వ్యక్తంచేశారు. గత ప్రభుత్వ హయాంలో తండాకు 29 డబుల్ ఇళ్లు వచ్చాయి. ఇళ్లు అసంపూర్తిగా వదిలివేయగా ఇప్పటిప్రభుత్వం వాటిని లబ్ధిదారులకు పంపిణీ చేయాలని నిర్ణయించింది. సోమవారం లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేసేందుకు రాగా తండావాసులు జరిగిన అన్యాయాన్ని తీసుకెళ్లారు. రెండురోజుల ముందు లబ్ధిదారులను ఎంపిక చేయగా రాత్రికి రాత్రే మార్చివేశారని మహిళలు మంత్రి పొంగులేటికి ఫిర్యాదుచేశారు. స్పందించిన మంత్రి అందరికి న్యాయం చేస్తామని, మిగిలిన వారికి ఇప్పుడు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

ముగ్గుల పోటీ విజేతలకు బహుమతుల ప్రదానం

ఖమ్మంటౌన్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): నగరంలోని 23వ డివిజన్ చర్చికాంపౌండ్ ప్రాంతంలో ఐద్వా, డీవైఎఫ్ఐ వన్‌టౌన్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ముగ్గుల పోటీలో విజేతలకు సీపీఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా దశాబ్ద కాలంగా ఐద్వా, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారని, పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంఏ.జబ్బార్, ఎస్‌కే. మెహరున్నీసా బేగం, బాగం అజిత, ఎస్‌కే. మీరాసాహెబ్, సుధాకర్, దినేష్, ఫరీదా, దాసరి నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

అంబరాన్ని అంటిన భోగి వేడుకలు





ఖమ్మం శ్రీ సిటీలో పూజలు చేస్తున్న మంత్రి తుమ్మల, తిరుమలాయపాలెంలో భోగి మంటలు వేస్తున్న యువకులు

ఖమ్మం రూరల్/నేలకొండపల్లి/ తిరుమలాయపాలెం జనవరి 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామంలో సోమవారం భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరు తమ ఇళ్ల ముందు రంగవల్లులు, బొబ్బెమ్మలు, భోగి మంటలతో సంబరాలు నిర్వహించారు. వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శ్రీ సిటీలోని శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీసిటీ చైర్మన్ గరికపాటి వెంకట్రావు, కాకాని యశ్వంత్ చౌదరి, విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి(ఆంధ్రజ్యోతి): నేలకొండపల్లి మండల వ్యాప్తంగా భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువకులు, మహిళలు సోమవారం తెల్లవారుఝామునే భోగి మంటలు వేసుకున్నారు. యువతీ యువకులు, మహిళలు, పురుషులు భోగి మంటలేసి ఉత్సాహంగా గడిపారు.

తిరుమలాయపాలెం (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో భోగి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. సుబ్లేడు, కాకరవాయి, తిరుమలాయపాలెం బచ్చోడు, పిండిప్రోలు, రఘునాథపాలెం, పాతర్లపాడు, జల్లేపల్లి కొక్కిరేణి తదితర గ్రామాల్లో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు తమ వాకిళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేశారు. అలాగే వేడుకల సందర్భంగా గ్రామాల్లో సందడి నెలకొంది. సుబ్లేడులో బోగిమంటలు వేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్‌రెడ్డి, ఓర వెంకటేశ్వర్లు, సుమన్‌రెడ్డి, మెట్టు అనిల్, గండమాల సుందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు ప్రముఖుల సంక్రాతి శుభాకాంక్షలు

ఖమ్మంక్రైం/బైపాస్‌రోడ్, జనవరి 13(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండగ సందర్భంగా ఖమ్మం జిల్లాప్రజలందరికి పోలీసు కమిషనర్ సునీల్‌దత్, బీజేపీ రాష్ట్ర నాయకుడు తాండ్ర వినోదరావు, జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరు ఆయారారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని కోరారు.

నేడు అధికారులతో ఎంపీడీవో సమీక్షా సమావేశం

తిరుమలాయపాలెం, జనవరి13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రప్రభుత్వం చేపట్టిన నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం వివిధ శాఖల అధికారులకు మంగళవారం తిరుమలాయపాలెంలో రైతువేదికలో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సిలార్‌సాహెబ్ తెలిపారు. మడలస్థాయి సమావేశానికి పంచాయతీరాజ్, రెవెన్యూ, వ్యవసాయశాఖ, ఐకేపీ రెవెన్యూ, కార్యదర్శులు పాల్గొనాలని కోరారు.

రైతుబజార్ కూరగాయల ధరలు

కూరగాయలు ధరలు
(కిలో ఒక్కంటికి రూపాయల్లో)

టమాటా	20రూ.
వంకాయ	48
గుత్తి వంకాయ	50
బీరకాయ	48
పచ్చిమిర్చి	44
కాకరకాయ	54
బెండకాయ	48
పొట్లకాయ	34
దోసకాయ	44-48
నాటుచిక్కుడు	128
గోరుచిక్కుడు	48
క్యాబేజీ	24
దొండ	54-60
సొరకాయ	20
క్యారెట్	54
క్యాప్సికం	58
ఆలుగడ్డ	28
ఉల్లిగడ్డ	40-45
కోడిగుడ్ల ట్రే (30 గుడ్లు)	160
కొత్తిమీర కట్ట	20

- ఆంధ్రజ్యోతి, ఖమ్మం మార్కెట్

మంచుకొండకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



కాంగ్రెస్ నాయకుడు పాలెపు వెంకటరమణ ఆధ్వర్యంలో మంచుకొండకు ద్విచక్రవాహన ర్యాలీ

ఖమ్మం సంక్షేమ విభాగం/ రఘునాథపాలెం, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): రఘునాథపాలెం మండలం మంచుకొండకు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, రైతులు స్వచ్ఛందంగా తరలివెళ్లారు. మంచుకొండలో ఎత్తిపోతల పథకం నిర్మాణానికి వ్యవస్థాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విశేషంగా కృషి చేశారు. సోమవారం మంచుకొండలో ఎత్తిపోతల పథకం శంకుస్థాపన కార్యక్రమానికి ఖమ్మం కార్పొరేటర్ పాలేపు విజయవెంకటరమణ, ఖమ్మం ఏఎంసీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ జావీద్, ఇతర కాంగ్రెస్ కార్పొరేటర్లు డివిజన్ల నుంచి వందల ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా ఖమ్మం నుంచి మంచుకొండకు వెళ్లారు. అలాగే రఘునాథపాలెం మండలంలోని 40 గ్రామ పంచాయతీల నుంచి గిరిజనులు, రైతులు అధిక సంఖ్యలో మంచుకొండ ఎత్తిపోతల పథకం శంకుస్థాపనకు హాజరైనారు. మాజీ సర్పంచి వాంకుడోత్ దీప్లానాయక్, తమ్మినేని నాగేశ్వరరావు, కొంటెముక్కల నాగేశ్వరరావు, తాతా రఘురాం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఖమ్మం నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్‌గా దిరిశాల

నియమించిన డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల



చిన్న వెంకటేశ్వరరావు

రఘునాథపాలెం, జనవరి 13(ఆంధ్రజ్యోతి): రైతు కుటుంబంలో జన్మించిన నాయకునికి ఆత్మ కమిటీ చైర్మన్‌గా అవకాశం కల్పించారు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు 15ఏళ్లుగా దిగుమతిశాఖ అధ్యక్షుడిగా పనిచేస్తూనే మండల కాంగ్రెస్‌లో కీలకంగా ఉన్న దిరిశాల చిన్న వెంకటేశ్వరరావుకు ఆత్మ కమిటీ చైర్మన్ పదవి దక్కింది. రఘునాథపాలెం మండలం బూడిదంపాడుకి చెందిన దిరిశాల చిన్న వెంకటేశ్వరరావు కుటుంబం ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంది. మాజీ మంత్రి దివంగత రాంరెడ్డి వెంకటరెడ్డి ద్వారా క్రియాశీలకంగా దిరిశాల కాంగ్రెస్‌లో మారారు. 2020లో బుగ్గవాగు ప్రాజెక్టు కోసం పోరాటాలు చేశారు. గత అసెంబ్లీ, పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం రాత్రింబవళ్లు పనిచేశారు. దీంతో అనూహ్యంగా దిరిశాలకు ఆత్మ కమిటీ చైర్మన్ కైవాసం చేసుకున్నారు.. ఈ మేరకు సోమవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆదేశాలిచ్చారు. దిరిశాలకు ఆత్మ కమిటీ చైర్మన్ రావటంతో ఆయన స్పందిస్తూ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రారంభమైన కేఎంసీ ముగ్గుల పోటీలు

రూ.14లక్షల వ్యయంతో మూడు రోజులు కార్యక్రమం



బహుమతులు అందిస్తున్న టీఎంసీ సుజాత

ఖమ్మం సంక్షేమ విభాగం, జనవరి 13(ఆంధ్రజ్యోతి): ప్రతి సంవత్సరం ఖమ్మం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టే సంక్రాంతి మూడు రోజుల ముగ్గుల పోటీలు సోమవారం ప్రారంభమైనాయి. ఉదయం 9గంటల నుంచి మహిళలు లకారం ట్యాంక్ బండ్‌కు చేరుకొని ముగ్గులు పోటీలో పాల్గొన్నారు. మొత్తం 128 వరకు ముగ్గుల బాక్సలను ఏర్పాటు చేయగా వాటిలో 115 మంది మహిళలు ముగ్గులు వేశారు. వీరిలో ప్రథమ బహుమతి రూ. 25వేలు ఆర్ లక్ష్మీస్రవంతి, ద్వితీ య బహుమతి రూ.15వేలు టీ శిల్ప, తృతీయ బహుమతి రూ.10వేలు నిర్మలాదేవిలు అందుకున్నారు. మరో 15 మంది మహిళలు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. సాయంత్రం లకారం ట్యాంక్ బండ్‌పై నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్లు కమర్తపు మురళీ, మెప్మా టీఎంసీ సుజాత విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.

ఆలయంలో కాంగ్రెస్ కార్యకర్తల పూజలు

నేలకొండపల్లి, జనవరి13 (ఆంధ్రజ్యోతి): పాలేరు ఎమ్మెల్యే, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వరంగల్ వెళ్లి తిరిగి వస్తుండగా కారు టైర్లు పేలి తృటిలో ప్రమాదం నుంచి బయటపడ్డ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు పూజలు నిర్వహించారు. మూటాపురం కాంగ్రెస్ కార్యకర్తలు వీరన్నస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొక్కు తీర్చుకున్న వారిలో గుడిమళ్ల మధు, బొల్లినేని వెంకటేశ్వర్లుతో పాటుగా పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా గోదాదేవి కల్యాణం

నేలకొండపల్లి, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): ధనుర్మాసం, భోగి పర్వదినం సందర్భంగా సోమవారం మండల వ్యాప్తంగా దేవాలయాల్లో గోదాదేవి- రంగనాయకుల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. భోగి పండుగను పురస్కరించుకుని ఉదయం నుంచే దేవాలయాలకు భక్తులు పోటెత్తారు. నేలకొండపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీసంతాన వేణుగోపాలస్వామి(రాజగోపాలస్వామి), మంగ్రాజుపల్లిలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయాల్లో గోదాదేవి-రంగనాయకులు కల్యాణం ఘనంగా నిర్వహించారు.

నూతన జాతీయ వ్యవసాయ మార్కెట్ ముసాయిదా బిల్లును ఉపసంహరించుకోవాలి

● బిల్లు పత్రాలను దహనం చేసిన ఏఐయూకేఎస్ నాయకులు

ఖమ్మం సంక్షేమ విభాగం, జనవరి 13(ఆంధ్రజ్యోతి): నూతన జాతీయ వ్యవసాయ మార్కెట్ ముసాయిదా బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉప సంహరించుకోవాలని ఏఐయూకేఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మలీదు నాగేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ముసాయిదా బిల్లు జీరాక్స్ పత్రాలను దగ్ధం చేశారు. బిల్లును కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా రూపొందించారని ఆరోపించారు. నాయకులు కమ్మకొమటి నాగేశ్వరరావు, మారుతి మల్లయ్య, తిమ్మిరి హనుమంతరావు, వీర్ల వెంకట అప్పారావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల అడహక్ కమిటీ నియామకం

▸▸ కన్వీనర్‌గా వాంకుడోత్ దీప్లానాయక్ ▸▸ 8 మంది సభ్యుల నియామకం ▸▸ మంత్రి తుమ్మలకు నాయకుల కృతజ్ఞతలు



దీప్లానాయక్

రఘునాథపాలెం, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): రఘునాథపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక పీఠముడి వీడింది. మండల అడ్‌హక్ కమిటీని నియమిస్తూ డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఉత్తర్వులు విడుదల చేశారు. మండల అధ్యక్ష పదవి కోసం ఇటీవల దరఖాస్తులు కోరగా సుమారు 30మంది అధ్యక్ష పదవి కోసం పోటీ పడ్డారు. ఇంతటి పోటీ ఉండటంతో పదేళ్లుగా పూర్తి స్థాయిలో కాం గ్రెస్ మండల అధ్యక్షుడు అధికారికంగా ని యామకం కాలేదు. గత అసెంబ్లీ, పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఖమ్మం నగరానికి చెందిన వారిని ఇన్‌చార్జ్‌లుగా పెట్టిన కాంగ్రెస్‌కు ప్రతి పోలింగ్ బూత్‌లోను మెజార్టీ దక్కింది.

మంత్రి తుమ్మల చొరవతో కొలిక్కి

రఘునాథపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నియామకం కోసం గతేడాదిగావ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకులతో మాట్లాడి ఓ కొలిక్కి తీసుకొచ్చారు. మంచుకొండ తాజా మాజీ సర్పంచ్ వాంకుడోత్ విజయ భర్త వాంకుడోత్ దీప్లానాయక్ ను మండల అధ్యక్షుడిగా నియమిస్తూ డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. దీపానాయక్ కుటుంబం 50ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీలో ఎంతో కీలకంగా పనిచేసింది. గత ప్రభుత్వ హయాంలో ఎన్నో ఒత్తిడిలు, కేసుల్ని ఎదుర్కొన్నారు. కాగా భూక్యా బా లాజీ, చెరుకూరి పూర్ణ చంద్రరావు, కుతుంబాక సీతారం, రెంటాల ప్రసాద్, దరవత్ రామూర్తి, కేళోత్ దేవ్‌సింగ్, బండి వెంకన్న, తేజావత్ వెంకన్నలను మండల అడహక్ కమిటీ సభ్యులుగా నియామకం చేశారు. సభ్యుల నియామకంలోను సామాజిక వర్గాలను పరిగణించటంతో కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. అడహక్ కమిటీ నియామకం కావటంతో మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపారు.

Printed and published by Koganti Venkata Seshagiri Rao , on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and published at "Aamoda Press" at Plot No. 112, IDA, Khanapuramhaveli, Khammam, Tel. No. 08742-247915, Editor: N.Rahul Kumar.
RNI No: APTEL/2004/11932 Managing Director : Vemuri Radha Krishna,Founder : K.L.N. Prasad.

వైభవంగా గోదాదేవి కల్యాణం

ధనుర్మాసం సందర్భంగా సోమవారం పలు మండలాల్లో, పట్టణాల్లో గోదాదేవి అమ్మవారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. నెలరోజుల పాటు శ్రద్ధలతో జరుపుకున్న ఈ ధనుర్మాసం గోదాదేవి మానవ జాతికి చూపించిన ఒక మంచి మార్గమని, దీనిని ఆచరించిన వారు చక్కటి సుఖ శాంతులు ఆనందాన్ని పొందుతారని పలువురు ప్రవచనకర్తలు అన్నారు.



చింతకానిలో...



వేంసూర్‌లో...



సత్తుపల్లి: గీతామందిరంలో దయానంద్‌ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



ముదిగొండ: ముత్తారంలో గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



రేజర్లలో మేళతాళాల నడుమ సారె తీసుకువెళ్తున్న భక్తులు



ఏన్కూర్‌లో..



కల్లూరులో...

'టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి'

ఎర్రుపాలెం జనవరి13(ఆంధ్రజ్యోతి): టీడీపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని టీడీపీ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అన్నారు. సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు దోమదుల సామేలు సమక్షంలో వరికూటి రవి, గంగవరపు కృష్ణారావు, ఆధ్వర్యంలో మామునూరు గ్రామం నుంచి టీడీపీలోకి 21 కుటుంబాలు చేరాయి. ఈసందర్భంగా రామనాథం మాట్లాడుతూ టీడీపీ పార్టీ పేద, బడుగు, బలహీనవర్గాల పార్టీ అని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలు నెరవేర్చేందుకు టీడీపీ తెలంగాణ రాష్ట్రంలో ఎంతో బలమైన శక్తిగా ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో గురజాల సత్యనారాయణ, గూడూరు వెంకటేశ్వరెడ్డి, దేవరకొండ మోహన్‌రావు, శీలం నాగిరెడ్డి, గోసు రామారావు, మోంద్రు మరియదాస్, చక్రపాణి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఏఎంసీ ముసాయిదా పత్రం దహనం

వైరా, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): వైరాలో సోమవారం భోగి పండుగను పురస్కరించుకొని తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ నూతన వ్యవసాయ మార్కెట్ ముసాయిదా పత్రాలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మాజీ ఎంపీపీ బొంతు సమత, తోట నాగేశ్వరరావు, కృష్ణవేణి, యనమద్ది రామకృష్ణ, రుద్రాక్షల నర్సింహాచారి, మల్లెంపాటి ప్రసాద్, వడ్లమూడి మధు, అమరనేని కృష్ణ, షేక్.పాషా, పైడిపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైరాలో పాటల పోటీలు

వైరా, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ సందర్భంగా గద్వాల రమేష్ తన కుమార్తె గద్వాల రవళి ప్రథమ వర్ధంతి సందర్భంగా సోమవారం వైరాలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి పాటల పోటీలు నిర్వహించారు. మునిసిపల్ ఛైర్మన్ సూతకాని జైపాల్, సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం జ్యోతిప్రజ్వలన చేసి పాటల పోటీలు ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు కొంగర సుధాకర్, షేక్.షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీని ప్రజల్లోకి తీసుకెళ్లాలి'

బోనకల్, జనవరి 13(ఆంధ్రజ్యోతి): బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితబావంతో పని చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక సూచించారు. బోనకల్‌లో సోమవారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లూరి సురేష్, జంపాల రవి, బోళ్ల భిక్షపతి, మందపల్లి పాపారావు, గూడా రంగయ్యశాస్త్రి, కాలసాని పరుశురాం పాల్గొన్నారు.

మాణిక్యారం మాజీ సొసైటీ చైర్మన్ మృతి



సామ్యనాయక్(ఫైల్)

కారేపల్లి, జనవరి13(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మాణిక్యారం సహకార సొసైటీ మాజీ చైర్మన్, సీపీఎం సీనియర్ నాయకుడు వాంకుడోత్ సామ్య నాయక్(90) సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. పలువురు మండల సీపీఎం నాయకులు సామ్య కుటుంబాన్ని సందర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో మధిర విద్యార్థి ప్రతిభ

మధిరటౌన్, జనవరి13(ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా కోదాడలో తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో మధిరకు చెందిన క్రీడాకారుడికి ప్రథమ బహుమతి లబించింది. మధిర ఎస్సీకాలనీకి చెందిన గద్దల యశ్వంత్ 110 కేజీల విబాగంలో ప్రథమ బహుమతి గెలుపొందాడు. యశ్వంత్‌ను కాలనీవాసులు అభినందించారు.

చెన్నకేశవస్వామి దేవాలయ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

చింతకాని, జనవరి 13(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయ పాలకవర్గం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సోమవారం నిర్వహించారు. సందర్భంగా నూతన కమిటీ సభ్యులతో ఆలయ ఈవో రామకోటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన చైర్మన్ యడ్లపల్లి శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాస్‌చార్యులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, మడిపల్లి భాస్కర్, కొప్పుల గోవిందరావు, బందెల నాగార్జున, బొర్రా ప్రసాద్, తోటకూరి ప్రగతి, కంచుమర్తి రామకృష్ణ, చాట్ల చంద్రం, కాంద్ర పిచ్చయ్య, సభ్యులు పాల్గొన్నారు.

మైనర్ కాల్వకు మరమ్మతులు

తల్లాడ, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): తల్లాడ మండలంలోని ఎన్నెస్పీ సిరిపురం మేజర్ కాల్వ పరిధిలో ఉన్న తెలగవరం మైనర్ కాల్వకు రైతులే స్వచ్ఛందంగా మరమ్మతులు చేసి సాగు నీరు పారేలా అడ్డంకులు తొలగించారు. బిల్లుపాడుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు జక్కంపూడి కిషోర్ ఆధ్వర్యంలో రైతులు ఎక్స్‌కవేటర్ సహాయంతో కాల్వలో పెరిగిన కంపచెట్లు, గుర్రపు డక్క, చెత్తను తొలగించారు. దీంతో సాగర్‌జలాలు ఆయకట్టు చివరి భూములకు చేరేలా మార్గం సుగమమం అయింది.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: భట్టి



వంగవీడులో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి

మధిర రూరల్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం మండలంలో పలు గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. సిరిపురం గ్రామంలో నూతన జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి భట్టి రూ.ఐదుకోట్లు నిధులు మంజూరు చేయించిన సందర్భంగా ఆగ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, సూరంశెట్టి కిషోర్, పాటిబండ్ల సత్యంబాబు, కర్నాటి రామారావు, దారా బాలరాజు, లక్ష్మారెడ్డి, దుంపా వెంకటేశ్వర్‌రెడ్డి, అయిలూరి సత్యనారాయణరెడ్డి, వనమా పిచ్చయ్య, వెంకటేశ్వర్లు, రామకృష్ణ పాల్గొన్నారు.

బోనకల్, జనవరి 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను సోమవారం సాయంత్రం డిప్యూటీ సీఎం మల్లు భట్టీ విక్రమార్క ప్రారంభించారు. రేషన్ డీలర్ల సంఘ నాయకులు సుంకర రామారావు, తోట లింగయ్య, బందం అచ్చయ్యలు తమ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు పైడిపల్లి కిషోర్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం, నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, రమ, మరీదు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

వైరా, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రెబ్బవరం హైస్కూల్‌లోని 1999 పదోతరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 25సంవత్సరాల తర్వాత ఉద్యోగ, వ్యాపార, వివిధ రంగాల్లో ఎక్కడెక్కడో స్థిరపడిన పూర్వవిద్యార్థులు రెబ్బవరానికి సమీపంలో కలుసుకున్నారు. తాము చదివిన పాఠశాలలో అందరూ కలిసి ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమం లో గుత్తా నాగరాజు, తూము సుధాకర్, జి.కవిత, టి.రజిని, వెంకటలక్ష్మి, షేక్.ఖాసీం, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగ్గుల పోటీలు



ముదిగొండలో..

ఏన్కూరు, జనవరి13(ఆంధ్రజ్యోతి): ఏన్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఏన్కూరుకు చెందిన వారామి బాల భగవద్గీత సేవా వాహిని కమిటీ ఆధ్వర్యంలో ఈపోటీలు నిర్వహించారు. ఖమ్మం పట్టణానికి చెందిన యోజ్ఞశ్రీ కూచిపుడి నాట్యం అలరించింది. ఈకార్యక్రమంలో డాక్టర్ మౌనిక, అర్చకులు రాంబాబుశర్మ, రంగాచార్యులు, కిషోర్ కుమారాచార్యులు, చకిరణ్‌కుమార్‌చార్యులు, తమ్మన మురళి, శివ, దేవి, నరసయ్య అరుణ పాల్గొన్నారు.

ముదిగొండ, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మేడేపల్లి గ్రామంలో సామినేని ఉపేంద్రయ్య జ్ఞాపకార్థం సోమవారం మహిళలకు ముగ్గుల పోటీలు, యువకులకు క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మాజీ సర్పంచ్ సామినేని రమేష్, పోటు ప్రసాద్, రాము, రంగారెడ్డి, రమేష్ పాల్గొన్నారు.



తల్లాడలో విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తున్న దృశ్యం

భోగి పండుగ వేడుకలు

సంక్రాంతి పండుగ సందర్భంగా భోగి వేడుకలను ప్రజలు ఘనంగా జరపుకున్నారు. భోగి మంటలు వేసి సంబరాలు నిర్వహించారు. హరిదాసు కీర్తనలతో వచ్చిన హరిదాసులను ప్రతి ఇంటా సాదరంగా ఆహ్వానించారు. ఇంటి ముందు రంగవళ్లులు తీర్చిదిద్ది గొబ్బెమ్మలతో అలంకరించారు. కుటుంబ సభ్యులంతా ఒక్కచోటచేరి జ్ఞాపకాలను పంచుకుంటూ భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



వేంసూరులో చిన్నారికి భోగిపండ్లు పోస్తున్న దృశ్యం



మధిరటౌన్‌లో..



తల్లాడలో గంగిరెద్దుల ఆట



మధిరలో భోగి మంటలు వేస్తున్న దృశ్యం



వైరాలో..